

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 433 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 2 జూన్ 2025 | వెల : 4/-

# కవితకు కేసీఆర్ మార్క్ ట్రీట్మెంట్

- హరీష్ కు కీలక బాధ్యతలు..!?
- కవిత వ్యవహారం పైన కేసీఆర్ కీలక నేతలతో చర్చిస్తున్నారు.
- పార్టీ ముఖ్యులకు కీలక ఆదేశాలు
- ఇదే కవిత విషయంలో ఎవరూ స్పందించవద్దని సూచన
- తన అన్న కేటీఆర్ లక్ష్యంగా కవిత ఆరోపణలు





హైదరాబాద్

తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత వ్యవహారం సంచలనంగా మారుతోంది. కవిత రాసిన లేఖతో మొదలైన వివాదం.. రోజు రోజుకీ ముదురుతోంది. తన తండ్రి.. బీఆర్ఎస్ పార్టీ పైన అభిమానం చూపిస్తూనే కవిత చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ నేతలకు అంతు చిక్కటం లేదు. కవిత వ్యవహారం పైన కేసీఆర్ కీలక నేతలతో చర్చిస్తున్నారు. పార్టీ ముఖ్యులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఇదే కవిత విషయంలో ఎవరూ స్పందించవద్దని సూచించినట్లు తెలుస్తోంది. ఇక.. ఈ సమయంలోనే హరీష్ కు కీలక బాధ్యతలు అప్పగించాలని కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. హరీష్ కు పార్టీ బాధ్యతల ను అప్పగించేందుకు కేసీఆర్ సిద్దంగా ఉన్నారని సమాచారం ఇదే సమయంలో కేసీఆర్, కేటీఆర్ ఫోన్లను కవిత లిఫ్ట్ - మిగతా3లో

# పండగే పండగ..





- నేటి నుంచే రాజీవ్ యువ వికాసం రుణ మంజూరు పత్రాలు అందజేత
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం
- ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు జూన్ 2 నుంచి రుణ మంజూరు పత్రాలు జారీచేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు
- ఈ ప్రక్రియను జూన్ 9వరకు కొనసాగింపు
- జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి శిక్షణ
- లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరుగుపరచడానికి ట్రైనింగ్

హైదరాబాద్

వ్యాపార ఆలోచనలు ఉన్నా.. పెట్టుబడి సాయం లేక వెనుకబడిన లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువకులకు అండగా నిలిచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు జూన్ 2 నుంచి రుణ మంజూరు పత్రాలు జారీచేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేసింది. ఈ ప్రక్రియను జూన్ 9వరకు కొనసాగించనుంది. అలాగే జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరుగుపరచడానికి ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. జూన్ 16 నుంచి ఉపాధి యూనిట్ల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి తమ - మిగతా3లో



## 2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

- ఆపరేషన్ సిందూర్‌ను కూడా వదల్లేదు..
- మమతా బెనర్జీపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఫైర్
- వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు
- రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలు

## పశ్చిమ బెంగాల్‌ను ఉత్తర కొరియాలా మార్చొద్దు

- ఆమెను విడుదల చేయకపోతే బెంగాల్ మరో ఉత్తర కొరియా అవుతుంది: కంగనా
- సోషల్ మీడియా పోస్ట్ కేసులో శర్మిష్ఠ పనోలీ అరెస్ట్
- ఇది అన్యాయమన్న బాలీవుడ్ నటి కంగనా రనౌత్
- మతపరమైన మనోభావాలు దెబ్బతీశారని శర్మిష్ఠపై కేసు



## ప్రజల వద్దకు వెళ్లాలి

మోదీ పాలనను వివరించాలి'

11 ఏళ్లుగా మోదీ పాలన అనేది ఎంతో పారదర్శకతతో సాగుతుంది

ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలి

నీతివంతమైన పాలన అందించాం

ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి.



హైదరాబాద్

ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని ప్రజలకు నీతివంతమైన పాలన అందించామన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. 11 ఏళ్లుగా మోదీ పాలన అనేది ఎంతో పారదర్శకతతో సాగుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వర్క్ షాపులో బీజేపీ శ్రేణులను ఉద్దేశించి కిషన్ రెడ్డి మాట్లాడారు. ' మనం ప్రజల వద్దకు వెళ్లాలి. 11 ఏళ్ల మోదీ పాలనను ప్రజలకు వివరించాలి. ప్రతి ఇంటికి - మిగతా3లో



## దేశంలో విజృంభిస్తున్న కోవిడ్..

- కోవిడ్-19 కేసులు 1200 శాతం పెరిగినట్లు సమాచారం
- తాజా సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా 3,758 యాక్టివ్ కేసులు
- గత 24 గంటల్లో 363 కొత్త కేసులు నమోదు
- ప్రస్తుతం కోవిడ్-19 కేసులు అత్యధికంగా నమోదవుతున్న రాష్ట్రాల్లో కేరళ

## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం




11 మందికి శౌర్య పతకం

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుశాఖలో పనిచేసే గ్రేహౌండ్స్‌కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. - మిగతా3లో

# 2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**కోల్‌కతా:** ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు.

**జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలు**

కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు.



మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు.

**2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే**

బెంగాల్‌లో ఏళ్ల తరబడి కమ్యూనిస్ట్ పాలన నడిచిందని, ఆ తర్వాత 'మా, మాటీ, మానుష్' నినాదంతో మమతాబెనర్జీ అధికారంలోకి వచ్చారన్నారు. అయితే ఆమె నాయకత్వంలో బంగ్లా చొరబాట్లు, మహిళలపై నేరాలు, నేరపూరిత ఘటనలు, బాంబు పేలుళ్ల ఘటనలు పెరిగాయని అమిత్‌షా ఆరోపించారు. మమతా బెనర్జీ పగ్గాలు చేపట్టాక వందలాది మంది బీజేపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, దీదీని సాగనంపే సమయం వచ్చిందని అన్నారు. పశ్చిమ బెంగాల్ 2026 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

# పశ్చిమ బెంగాల్‌ను ఉత్తర కొరియాలా మార్చొద్దు

సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ వ్యవహారంలో కోల్ కతా విద్యార్థిని శర్మిష్ఠ పనోలీ అరెస్ట్ కావడాన్ని బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్రంగా ఖండించారు. ఇది అన్యాయమని, ఉత్తర కొరియా తరహా నియంతృత్వాన్ని తలపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఇప్పటికే పలువురు ప్రముఖులు షర్మిష్ఠకు మద్దతుగా నిలిచారు. ఢిల్లీలో ఇవాళ జరిగిన ఓ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కంగనా ఈ వ్యాఖ్యలు చేశారు. ఇన్‌ఫ్లుయెన్సర్, న్యాయ విద్యార్థిని అయిన శర్మిష్ఠను కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేయడం వల్ల ఆమె కెరీర్‌కు నష్టం వాటిల్లుతుందని కంగనా ఆందోళన వ్యక్తం చేశారు. "ఏ అమ్మాయికి లేదా ఇలాంటి నిర్బంధం ఎదురుకాకూడదు" అని ఆమె అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ ప్రభుత్వంపై కంగనా విమర్శలు గుప్పించారు. "పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని మరో ఉత్తర కొరియాగా మార్చవద్దని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను" అని కంగనా పేర్కొన్నారు. "ప్రతి పౌరుడికీ ప్రజాస్వామ్య హక్కులు ఉంటాయి. ఒకవేళ ఆమె ఏదైనా అభ్యంతరకరమైన వ్యాఖ్య చేసి ఉంటే, దానికి తర్వాత క్షమాపణ కూడా చెప్పారు. ఆమె సాధారణ సందర్భంలోనే ఆ వ్యాఖ్య చేసినట్లు అనిపిస్తోంది. ఈ రోజుల్లో యువత ఇలాంటి భాషను సాధారణంగానే వాడుతున్నారు" అంటూ కంగనా వివరించారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో మతపరమైన వ్యాఖ్యలున్న వీడియోలను పోస్ట్ చేశారన్న ఆరోపణలపై 22



ఏళ్ల శర్మిష్ఠ పనోలీని కోల్‌కతా పోలీసులు నిన్న హర్యానాలోని గురుగ్రామ్‌లో అరెస్ట్ చేశారు. ఆ తర్వాత శర్మిష్ఠ ఆ వీడియోను తొలగించి, బహిరంగంగా క్షమాపణ కూడా చెప్పారు. మే 15న గార్డెన్ రీచ్ పోలీస్ స్టేషన్‌లో ఆమెపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో మతప్రాతిపదికన విద్వేషాలు రెచ్చగొట్టడం, ఉద్దేశపూర్వకంగా మత మనోభావాలను దెబ్బతీయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి అభియోగాలను భారతీయ న్యాయ సంహిత కింద చేర్చారు. అరెస్ట్ అనంతరం శర్మిష్ఠను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

## పాక్, దుబాయ్‌కు భారతీయుల అక్రమ రవాణా..

# ఆలయంలో సంచలన లేఖ

**ఛండీగఢ్:** హర్యానాలోని ఓ శివాలయంలో దొరికిన సీక్రెట్ లేఖ సంచలనంగా మారింది. సదరు లేఖలో? దాదాపు 100 మంది కిడ్నాప్ చేసినట్టు రాసి పెట్టి ఉండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనంతరం, రంగంలోకి దిగిన పోలీసులు.. దానిలోని విషయాలను పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి రాసిన లేఖలో హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేశారు. వివరాల ప్రకారం.. హర్యానా హిస్సార్‌లోని రెడ్ స్క్వేర్ మార్కెట్‌లో ఉన్న శివాలయంలో పూజ చేసేందుకు శనివారం ఉదయం పూజరి సురేష్ గుడికి వెళ్లారు. ఆలయ ద్వారాలు తెరిచినప్పుడు గోధుమ రంగు కవరులో ఒక లేఖ కనిపించింది. వెంటనే సురేష్.. దానిని తెరిచి చూశాడు. అందులో ఉన్న మ్యాటర్ చదవడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యాడు. ఇక, ఆ లేఖపై తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి చిరునామా ఉంది. దీంతో పూజారి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అనంతరం, హుటాహుటిన అక్కడికి చేరుకుని పోలీసులు లేఖను స్వాధీనం చేసుకున్నారు. దానిలోని విషయాలను పరిశీలించారు. హిస్సార్, అంబాలా, గురుగ్రామ్, సిర్సా, రేవారి, గంగానగర్, అజ్మీర్, నర్వానా సహా దేశంలోని వివిధ నగరాల నుంచి దాదాపు వంద మందిని గుర్తుతెలియని వ్యక్తి కిడ్నాప్ చేసి దుబాయ్, పాకిస్తాన్‌కు విక్రయించినట్లు లేఖలో ఉంది. దీంతో, షాకైన పోలీసులు.. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.

**2018 నుంచే అక్రమ రవాణా..**

లేఖ ప్రకారం.. మేము 2018 నుంచి ఈ అక్రమ రవాణా ప్రారంభించాం. నేను నా పేరును వెల్లడించను. ఫతేహాబాద్‌కు చెందిన ఒక కుటుంబం మాకు సహాయం చేసేది. వారు లక్ష్యాలను ఎంచుకుని ప్రేమ లేదా డబ్బు లావాదేవీల ద్వారా ప్రజలను వలలో వేసుకునేవారు. హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్, అంబాలా వాసి దిగ్విజయ్, నర్వానాకు చెందిన నవీన్ రోహిలా, గురుగ్రామ్ వాసి అమర్?నాథ్, ఎల్లనాబాద్‌కు చెందిన వినోద్ కుమార్, అమిత్ బాగ్రి, రేవారీకి చెందిన అన్ను గులాటి, గంగానగర్?కు చెందిన రోహిణి, సన్నీ, అజ్మీర్?కు



చెందిన అంకిత్ శర్మ, సిర్సాకు చెందిన అనూజ్, యాజ్‌పుర్‌కు చెందిన నరేష్?ను వేరే దేశాలకు అక్రమ రవాణా చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఒకరు పాకిస్థాన్ నుంచి పారి పోయారని కూడా చెప్పారు. మహిళా ముఠా నాయకురాలు పారిపోయిన యువకుడిని పట్టుకుని చంపమని లేదా అతని కుటుంబం నుంచి ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయమని బెదిరిస్తోందన్నారు. ఆమె తన కుటుంబానికి హాని చేస్తానని బెదిరిస్తోందని, అందుకే భయపడి ఈ లేఖ రాస్తున్నానని పేర్కొన్నారు.

**సుమిత్ ఎవరు?.**

గుర్తు తెలియని వ్యక్తి రాసిన లేఖలో హిస్సార్?కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇదే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హిస్సార్ లో సుమిత్ అనే పేరు ఉన్న నాలుగైదు మంది కనిపించకుండా పోయినట్లు తేలింది. వారిలో ఎవరు అక్రమ రవాణాకు గురయ్యారో తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో వారి కుటుంబాలను సంప్రదించారు. అలాగే అక్రమ రవాణాకు సాయం చేసిన ఫతేహాబాద్ కు చెందిన కుటుంబం కోసం పోలీసులు వెతకడం ప్రారంభించారు.

**పోలీసుల తనిఖీలు..**

పాకిస్థాన్, దుబాయ్ వంటి ప్రదేశాలకు భారతీయుల అక్రమ రవాణా జరుగుతుందని ప్రస్తావించడం వల్ల దర్యాప్తు సంస్థలు ఈ లేఖను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు చేపట్టడానికి హర్యానా పోలీసులు కేంద్ర సంస్థలను సంప్రదించారు. అదే సమయంలో లేఖలో పేర్కొన్న వ్యక్తుల అదృశ్యాన్ని ధ్రువీకరించడానికి వారి కుటుంబాలను సంప్రదిస్తున్నారు. మానవ అక్రమ రవాణా గురించి లెటర్ వైరల్ కావడం వల్ల హిస్సార్, దాని పరిసర ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది.

## 10 ఐఈడీ బాంబులను నిర్వీరం చేసిన భద్రతా బలగాలు

**భద్రాచలం:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో 10 ఐఈడీ బాంబులను భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన 10 మందుపాతరలను తొలగించారు. కోహకమేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోడాపారా, గుర్మా అటవీప్రాంతంలో మందుపాతలను గుర్తించిన బలగాలు.. వాటిని వెలికితీశాయి. ఒక్కొక్కటి ఐదు కిలోలకుపైగా బరువు ఉన్నట్లు గుర్తించారు. మావోయిస్టులకు భద్రత బలగాలకు ఎదురుకాల్పులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అడవుల్లోకి కూంబింగ్‌కు వచ్చే భద్రతా బలగాలను హతమార్చడానికి మావోయిస్టులు దారి పొడవునా ఐఈడీలను అమర్చారు. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు కూంబింగ్ వెళ్తూ మందుపాతలను గుర్తించి నిర్వీర్యం చేశాయి.

## దేశంలో విజృంభిస్తున్న కోవిడ్



**ఢిల్లీ:** దేశంలో కరోనా కేసులు అంతకంతకూ పెరుగుతున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఆ గణాంకాల ఆధారంగా గడిచిన వారంలో కోవిడ్-19 కేసులు 1200 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ఆదివారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా 3,758 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. గత 24 గంటల్లో 363 కొత్త కేసులు నమోదు కాగా.. కోవిడ్-19తో నలుగురు మరణించారు. ఈ మరణాల్లో ఒక్కోటి కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో ఉండగా మిగతా రెండు పశ్చిమ బెంగాల్‌లో నమోదయ్యాయి. ప్రస్తుతం కోవిడ్-19 కేసులు అత్యధికంగా నమోదవుతున్న రాష్ట్రాల్లో కేరళ. ఈ రాష్ట్రంలో 1,400 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. తర్వాత మహారాష్ట్ర (485), ఢిల్లీ (436), గుజరాత్ (320), పశ్చిమ బెంగాల్ (287) రాష్ట్రాలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లోనూ కేసులు పెరుగుతున్నాయి. కర్ణాటకలో (238), తమిళనాడులో (199), ఉత్తరప్రదేశ్‌లో (149), రాజస్థాన్‌లో (62) యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక, గత మే 22న దేశంలో కేవలం 257 యాక్టివ్ కేసులుండగా మే 26న 1,010 కు పెరిగాయి. ఈ సంఖ్య మే 31నాటికి 3,395కు చేరింది. దీంతో దేశంలో కోవిడ్ కేసుల నమోదు సంఖ్య పెరుగుతున్నట్లు కేంద్రం విడుదల చేసిన నివేదిక హైలెట్ చేసింది. కొత్తగా నమోదైన 363 కేసుల్లో పశ్చిమ బెంగాల్‌లో 82, కేరళలో 64, ఢిల్లీలో 61, గుజరాత్‌లో 55 కేసులు ఉన్నాయి. ఈ సందర్భంగా ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహల్ మాట్లాడుతూ.. దేశంలో కోవిడ్-19 బాధితుల్లో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్లు ఉన్నాయి. ఈ నాలుగు సబ్‌వేరియంట్లు %బాఫీ.7, ఔఖీ+, జీచీ.1, చీదీ%.1.8.1. పశ్చిమ, దక్షిణ భారత్‌లో ఎక్కువగా కనపడుతున్నాయి. కానీ భయపడాల్సిన అవసరం లేదు' అని చెప్పారు.

## రైలు పట్టాలపై పొడవైన ఐరన్ పైపు.. తర్వాత ఏం జరిగిందంటే?



లక్నో: రైలుకు ప్రమాదం కలిగించేందుకు ముష్కరులు ప్రయత్నించారు. రైలు పట్టాలపై పొడవైన ఐరన్ పైపు, సిమ్మెంట్ పైపు ఉంచారు. లోకోపైలట్స్ సకాలంలో గుర్తించి రైలును నిలిపివేశారు. దీంతో రైలు పట్టాలు తప్పే ప్రమాదం తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి వేళ బల్వా గ్రామం సమీపంలోని రైలు పట్టాలపై పది అడుగుల పొడవైన ఇనుప పైపు, సిమ్మెంట్ పైపును ముష్కరులు ఉంచారు. సహరాన్‌పూర్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న ప్యాసింజర్ రైలు లోకోపైలట్స్ సకాలంలో దీనిని గుర్తించారు. ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును నిలిపివేశారు. కాగా, రైల్వే అధికారులు, పోలీసులకు ఈ సమచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. రైలు పట్టాలపై ఉంచిన పది అడుగుల పొడవైన ఇనుప పైపు, సిమ్మెంట్ గొట్టాన్ని పరిశీలించారు. రైలు డ్రైవర్ అప్రమత్తత వల్ల ప్రమాదం తప్పిందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బాధ్యులైన వారిని అరెస్ట్ చేస్తామని అన్నారు. మరోవైపు ఈ సంఘటన నేపథ్యంలో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. ట్రాక్‌ను క్లియర్ చేసిన తర్వాత రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## మాక్ డ్రిల్ సమయంలో తేనెటీగల దాడి.. పరుగులు తీసిన అధికారులు



**జైపూర్:** రాజస్థాన్‌లోని పాకిస్థాన్ సరిహద్దు జిల్లాలతో పాటు, ఆ రాష్ట్రం అంతటా శనివారం 'ఆపరేషన్ షీల్డ్' పేరుతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సమయంలో పలువురు అధికారులపై తేనెటీగలు దాడి చేశాయి. దీంతో వారంతా పరుగులు తీశారు. ఈ సంఘటన రియల్ మాక్ డ్రిల్‌ను తలపించింది. ఝులావర్‌లోని కాలిసింధ్ డ్యామ్ వద్ద మాక్ డ్రిల్ సందర్భంగా డ్రోన్ దాడి జరుగుతుందన్న పరిస్థితి నెలకొన్నది. అయితే అదే సమయంలో అక్కడున్న కలెక్టర్, ఎస్పీతో సహా చాలా మంది అధికారులు, ఉద్యోగులపై తేనెటీగలు దాడి చేశాయి. దీంతో వారంతా సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. కాగా, మాక్ డ్రిల్‌లో భాగంగా రాజస్థాన్ అంతటా శనివారం రాత్రి 8 గంటల నుంచి వేర్వేరు సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. వివిధ నగరాల్లో 15 నిమిషాల నుంచి 25 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బ్లాక్‌అవుట్ సమయంలో, ప్రజలు తమ ఇళ్ళు, షాపులు, కార్యాలయాల్లో లైట్లు ఆర్పివేశారు. రోడ్లపై వాహనాలు కూడా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. హెడ్‌లైట్‌లను కూడా ఆపివేశారు. జైపూర్‌లోని ఖతిపురా రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్కూల్ గ్రౌండ్‌లో డ్రోన్, క్షిపణి దాడులతో రియల్ టైమ్ మాక్ డ్రిల్ నిర్వహించారు

# కవితకు కేసీఆర్ మార్క్ ట్రీట్మెంట్

-మొదటిపేజీ తరువాయి

చేయడం లేదంటూ ప్రచారం

కేసీఆర్ మంత్రాంగం కవిత వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. కవిత తన పట్టు వీడటం లేదు. తన అన్న కేటీఆర్ లక్ష్యంగా కవిత చేస్తున్న ఆరోపణలు పార్టీకి నష్టం చేసేలా ఉన్నాయని సీనియర్లు భావిస్తున్నారు. ఇదే అంశాన్ని కేసీఆర్ వద్ద ప్రస్తావించారు. దీంతో.. కేసీఆర్ కీలక సూచనలు చేసినట్లు సమా చారం. బీజేపీ తో బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నాలు చేస్తున్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యల పైన కేసీఆర్ మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది. కవితకు పార్టీ నేతలు ఎవరూ మద్దతుగా మాట్లాడ వద్దని.. వ్యతిరేకంగానూ వ్యాఖ్యలు చేయవద్దని కేసీఆర్ నిర్దేశించినట్లు సమాచారం. ఇదే సమయం లో పార్టీ కేడర్ లో ఈ వివాదం తో నిరుత్సాహ పడకుండా ఎలా వ్యవహరించాలనే అంశం పైన హరీష్ కు కేసీఆర్ కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

హరీష్ కు బాధ్యతలు ఇక.. పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన సొంత చెల్లి కవిత పరోక్షంగా చేస్తున్న విమర్శలతో పార్టీలో స్పందన ఏంటనేది ఆరా తీస్తున్నారు. కవిత వ్యాఖ్యలతో కేటీఆర్ సైతం మన స్థాపానికి గురైనట్లు చెబుతున్నారు. కవిత వ్యవహారం వేళ వ్యూహాత్మకంగానే కేటీఆర్ విదేశాలకు వెళ్లినట్లు తెలుస్తోంది. పార్టీలో కేటీఆర్ - కవిత వివాదం పార్టీ పైన లేకుండా అవసరమైతే కఠిన చర్యలకు సిద్దమని కేటీఆర్ సంకేతాలు ఇస్తున్నారు. అందులో భాగంగా అవసరం అయితే హరీష్ కు పార్టీ బాధ్యతల ను అప్పగించేందుకు కేసీఆర్ సిద్దంగా ఉన్నారని సమాచారం. ఇదే సమయంలో కేసీఆర్, కేటీఆర్ ఫోన్లను కవిత లిఫ్ట్ చేయడం లేదంటూ ప్రచారం జరుగుతుంది. ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో సీనియర్ నేత హరీశ్‌రావు కేసీఆర్‌తో భేటీ అయ్యారు.


కేసీఆర్ దిశా నిర్దేశం కేసీఆర్ - హరీష్ భేటీలో కవిత అంశం కూడా చర్చకు వచ్చిందని, ఈ వ్యవహారాన్ని చక్కదిద్దే బాధ్యతను హరీశ్‌కు కేసీఆర్ అప్పగించారన్న ప్రచారం సైతం జరుగుతోంది. ఒకవైపు పార్టీ అధి నేత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరు కావాల్సి ఉండటం, మరోవైపు వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ సైతం ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారంలో రెండోసారి నోటీసులు జారీ అయి, ఏసీబీ ముందు హాజరు కావాల్సి ఉన్న నేపథ్యంలో కవిత వ్యవహారం సమస్యగా మారిందని భావిస్తున్నారు. దీంతో.. పార్టీ నేతలు ఎవరూ కవిత విషయంలో స్పందించ వద్దని కేసీఆర్ సూచన చేసినట్లు తెలుస్తోంది. జూన్ 5న కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు కానున్నారు. ఆ తరువాతనే కవిత విషయం.. పార్టీలో పదవుల మార్పు పైన కేసీఆర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

## మీరు అపాయంలో ఉన్నా.. ఎవరు ఆపదలో ఉన్నా

# ఈ ఒక్క నంబర్‌కు ఫోన్ చేస్తే చాలు

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న %ణఋశ్రీ%-112 అత్యవసర సహాయ సేవలు ప్రజలకు బాగా ఉపయోగపడుతున్నాయి. పోలీస్, అగ్నిమాపక, వైద్య, మహిళల రక్షణ, బాలల భద్రత వంటి విభాగాలను ఒకే నంబర్ 112 ద్వారా కలిపి సత్వర సహాయాన్ని అందిస్తున్నారు. డిసెంబర్ 2024లో ప్రారంభమైన ఈ సేవలు ఇప్పటివరకు 45 కేసులను సమర్థవంతంగా పరిష్కరించాయి. ప్రతి అత్యవసర పరిస్థితిలో ప్రజలు నిరభ్యంతరంగా ఈ సేవలను వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ గురించి మీకు తెలుసా..? అంటే ఏం లేదండి..దేశవ్యాప్తంగా అత్యవసర సేవల కోసం ఒకే నంబర్ %-% 112 అందుబాటులోకి తీసుకొచ్చారు. మీరు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా ఈ నంబర్‌కు కాల్ చేస్తే అధికారులు సెకన్ల వ్యవధిలో యాక్షన్‌లోకి దిగిపోతారు. వాయిస్ కాల్స్, %ూమీ%, ఇమెయిల్స్, పానిక్ %ూ�ూ% బటన్ లేదా %జు=ూూ% వెబ్ పోర్టల్ ద్వారా 112 సేవలు అందుబాటులో ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సత్వర సహాయాన్ని అందించేందుకు కంప్యూటర్ ఆధారిత డిస్పాచ్ టెక్నాలజీని ఉపయోగించి ఈ వ్యవస్థ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహిళల రక్షణ కోసం ఇది మరింత ఉపయోగకరంగా ఉంది.

తెలంగాణ ప్రభుత్వం సైతం 112 వ్యవస్థ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు అందుకుంటోంది. పోలీస్ (100), ఫైర్ డిపార్ట్‌మెంట్ (101), మెడికల్ (108), మహిళల కోసం (181), బాలల రక్షణ (1098), విపత్తుల నిర్వహణ (1077) వంటి విభిన్న సేవల కోసం ఉపయోగించే నంబర్లను ఒకే చోట సమన్వయం చేశారు. అంటే మీరు 112కు కాల్ చేయడం ద్వారా వీటిలో ఏ సేవలను అయినా అందుకోవచ్చు.



తెలంగాణ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (%+జు=ూూ-ణఋశ్రీ%-112) హైదరాబాదులో బంజారాహిల్స్‌లోని %+అజజజ% భవనంలో ఏర్పాటు చేశారు. ఇక్కడ అత్యవసర కంట్రోల్ రూములతో పాటు పోలీస్ పెట్రోల్ వాహనాలు సైతం నిత్యం అందుబాటులో ఉంటాయి. ఏదైనా కాల్ రాగానే అన్ని వ్యవస్థలతో సమన్వయం చేసుకుంటూ మెరుపు వేగంతో సేవలు అందిస్తున్నారు.

2024 డిసెంబర్ 5న ఈ సేవలు తెలంగాణలో ప్రారంభమయ్యాయి. ఆ రోజు నుంచి.. ఎన్నో కేసుల్లో ప్రజలకు సేవలు అందించారు. 112కు వచ్చిన కాల్స్ ద్వారా 31 ఆత్మహత్యా ప్రయత్నాలను నిలువరించారు. అలానే ఐదుగురు పిల్లల మిస్సింగ్ ఫిర్యాదులను చేధించారు. బాల్య వివాహాలు, హత్యాయత్నం, బలవంతపు వివాహం..పిల్లల కిడ్నాప్, అత్యాచార యత్నం, రోడ్డు ప్రమాదాలతో కలిపి ఏకంగా 45 కేసుల్లో సేవలు అందించారు.

ప్రతి కేసులో, %ణఋశ్రీ%-112 మొదటి కాల్ పాయింట్‌గా పనిచేసింది. కాల్ అందుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించి, నిరంతర సమన్వయంతో సమస్యను పరిష్కరించడంలో అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రజలు ఏ విధమైన అత్యవసర పరిస్థితులైనా %ణఋశ్రీ%-112 సేవను సందేహం లేకుండా ఉపయోగించాలని %+అజజజ% డైరెక్టర్ సూచించారు.

## తెలంగాణ ఆతిథ్యానికి రుణపడి ఉంటా..

# ప్రభాస్ బాహుబలి మూవీకి రివ్యూస్తా

తెలంగాణలో ఆతిథ్యానికి రుణపడి ఉంటానని మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని హైదరాబాద్ హైటెక్స్ వేదికగా శనివారం జరిగిన పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 72వ మిస్ వరల్డ్ గెలిచిన ఈ థాయ్ సుందరి మాట్లాడుతూ.. ఈ విజయం తనకు ఎంతో సంతోషం కలిగించిందని చెప్పింది. బ్యూటీ విత్ పర్పస్‌ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొంది. తెలంగాణలో సోషల్ సర్వీస్ చేయనున్నట్లు పేర్కొంది. మిస్ వరల్డ్ కిరీటం అందుకునే సమయంలో భావోద్వేగానికి గురయ్యానని.. అదే సమయంలో షాక్‌కు గురయ్యానని చెప్పింది.

పోటీల్లో తాను మాత్రమే విజేతను కానని.. పోటీదారులంతా తన దృష్టిలో విజేతలేనని చెప్పింది. ఇక్కడ మొదలైన తన ప్రయాణం చాలా అద్భుతమని.. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నానని చెప్పింది. తెలంగాణ ప్రజలు గౌరవ ఆతిథ్యం ఇచ్చారని.. వారిని మరిచిపోలేనని చెప్పింది. తెలంగాణ టూరిజాన్ని ప్రమోటం చేయడం తనకు ఎంతో




ఆనందాన్ని ఇచ్చిందని చెప్పింది. మిస్ వరల్డ్ కావాలన్న తన కల నెరవేరిందని చెప్పింది. హైదరాబాద్ అంటే తనకు ఇష్టమని, తెలంగాణ ఆతిథ్యం బాగుందని చెప్పింది. చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయని.. ఓపల్ ఫర్ హర్ ప్రాజెక్టు కోసం మరింత కృషి చేస్తానని చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా భారీయ చిత్రాలు, నటీనటుల గురించి సైతం థాయ్ సుందరి మాట్లాడింది. భారత్ నుంచి మిస్ వరల్డ్‌గా విజయాన్ని అందుకున్న వారిలో ఎవరంటే ఇష్టం అని మీడియా ప్రశ్నించగా.. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమేనని చెప్పింది. తనకు ఇష్టమైన మానుషి చిల్లర్‌ను ఫైనల్‌లో కలిశానని.. అలాగే, తనకు ప్రియాంక చోప్రా సైతం ఇష్టమేనని చెప్పింది. ఆమె నుంచే తాను స్ఫూర్తి పొందానని.. తనకు వీలున్న సమయంలో సినిమాలు చూస్తానని తెలిపింది. పలు బాలీవుడ్ సినిమాలు చూస్తానని.. తనకు అలియాభట్ తెలుసునని చెప్పింది. అలియా నటించిన గంగూబాయి కథియావాడి నాకెంతో నచ్చిందని.. అది మూవీ ప్రేక్షకులను ఆలోచింప చేసేలా ఉందని చెప్పింది.

అయితే, బాహుబలి మూవీ గురించి విన్నానని.. ఆ మూవీ చూడలేదని పేర్కొంది. పోటీలు పూర్తయ్యాక ఆ మూవీని చూడాలని నాకు నేనే ఒట్టు వేసుకున్నానని.. మళ్లీ ఇక్కడికి వచ్చే నాటికి తప్పకుండా ఆ మూవీపై రివ్యూ ఇస్తానని చెప్పింది. అవకాశం వస్తే బాలీవుడ్ సినిమాలో నటిస్తానని.. అదే నాకు ఓ మంచి అవకాశం అవుతుందని చెప్పుకొచ్చింది. మిస్ వరల్డ్ కిరీటం గెలువడం తన జీవితంలో అద్భుతమైన రోజని.. వ్యక్తిగతంగానే కాకుండా థాయ్‌లాండ్ ప్రజలకు మైలురాయిగా అభివర్ణించింది. ఈ విషయంలో తాను గర్వపడుతున్నానని.. మిస్ వరల్డ్ వేదికపై తమ దేశానికి గుర్తింపు లభించిందని పేర్కొంది.

# విందులు, వినోదాల కోసమే అందాల పోటీలు పెట్టారు

**సిద్దిపేట:** జగదేవ్‌పూర్ మండలం తీగుల్‌లో ఏర్పాటు చేసిన భారాస కార్యాలయాన్ని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రారంభించారు. కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. “అందాల పోటీలకు రూ.200కోట్లు ఖర్చు పెట్టారు. అనుచితంగా ప్రవర్తించినట్టు మిస్ ఇంగ్లాండ్ ఆరోపించారు. విందులు, వినోదాల కోసమే అందాల పోటీలు పెట్టారు. ఆ పోటీల వల్ల రాష్ట్రానికి చెడ్డ పేరు మాత్రమే. మూసీ పునరుద్ధరణ, హైడ్రా అని అన్నీ వదిలేశారు. రాజీవ్ యువశక్తి పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకే లబ్ధి చేకూరుతుంది. ఉద్యమ సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారు. ఇదేనా రేవంత్‌రెడ్డి తెచ్చిన మార్పు? కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. రైతు బంధు, కల్యాణ లక్ష్మి, జిల్లాకో మెడికల్ కాలేజీ ఇచ్చారు.. రద్దు చేస్తారా? అద్భుతమైన సచివాలయం కట్టారు అది తీసేస్తారా? 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. అది తొలగిస్తారా? దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పిన వ్యక్తి సీఎం రేవంత్‌రెడ్డి” అని హరీశ్‌రావు విమర్శించారు.



## పండగే పండగ..

-మొదటిపేజీ తరువాయి

కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్? యువ వికాసం పథకాన్ని తీసుకురాగా.. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా యువతి, యువకుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. 16.22 లక్షల మంది తమ వ్యాపార ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు సబ్సీడీతో కూడిన పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాదికి ఈ పథకం కింద 5 లక్షల మంది అర్హులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది. దీని కోసం రూ.6వేల 2వందల50 కోట్ల నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో జూన్ 2న రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించింది. రూ.50 వేల వరకు వంద శాతం, రూ.లక్ష వరకు 90 శాతం, రూ.2 లక్షల వరకు 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ కింద రుణాలు మంజూరు చేయనున్నారు.

**పేరు మార్చండి: కవిత డిమాండ్..**

తెలంగాణలో కొత్తగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం పేరును బీఆర్ఎస్ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ పేరును మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణకు రాజీవ్ గాంధీకి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. తెలంగాణ అమర వీరులు శ్రీకాంత చారి, యాది రెడ్డి లేదా కాళోజీ లేదా పీవీ నరసింహా రావులలో ఎవరి పేరైన పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ‘ప్రజల వద్దకు వెళ్లాలి..

-మొదటిపేజీ తరువాయి

వెళ్లి ప్రజలకు వివరించాలి. నీతివంతమైన పాలన అందించాం. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. గత యూపీఏ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కుంభకోణాలు జరిగాయి. రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం ముందుకు పోతుంది. వన్ నేషన్ వన్ రేషన్ దేశంలో అమలు చేస్తున్నాం. ఉగ్రవాద రహిత దేశంగా చేసేందుకు మోదీ చర్యలు తీసుకుంటున్నారు. ఉగ్రవాదుల స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో అందరూ చూశారు. మోదీ ఆధ్వర్యంలో నయా దేశంగా భారత్ 13 వందల రైల్వే స్టేషన్ లను దేశంలో ఆధునీకరణ చేస్తున్నాం. వ్యాపార, వాణిజ్య, విద్యుత్ రంగుల్లో ఘనమైన అభివృద్ధి సాధించాం. దేశ అభివృద్ధి పై చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ కు సవాల్ బీజేపీ మహిళా పక్షపాతి పార్టీ. కుల మతాలకు అతీతంగా పని చేస్తున్న ప్రభుత్వం. బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించాం. కాంగ్రెస్ ప్రభుత్వానికి, బీజేపీ ప్రభుత్వానికి నక్కకు నాకలోకానికి ఉన్నత తేడా ఉంది. ఆర్మీలో స్వయం ప్రతిపతి సాధించాం. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నాం. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిల్వాలన్నదే మోదీ లక్ష్యం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. 10 లక్షల కోట్ల అప్పులు.. కాంగ్రెస్ రెండు కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి కేంద్రీకృతం. ప్రజా సమస్యల పై చిత్తశుద్ధితో పని చేస్తున్న పార్టీ బీజేపీ. బీజేపీ తప్పా తెలంగాణ రాష్ట్రాన్ని ఏ పార్టీ కాపాడలేదు’ అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## భద్రాచలం రామాలయం దగ్గర అన్యమత ప్రచారం



భద్రాద్రి రామాలయంలో అన్యమత ప్రచార వివాదం నెలకొంది. ఆలయ ప్రాంగణంలోని శేష వస్త్రాల విక్రయ దుకాణంలో అన్యమత ప్రచార సంచిలో పెట్టి వస్త్రాలు విక్రయించడం భక్తులను ఆందోళనకు గురి చేసింది. భక్తులు దైవ దర్శనానికి వచ్చినప్పుడు మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా సీతారాముల వారికి వస్త్రాలను సమర్పిస్తుంటారు. అయితే దుకాణ దారులు పట్టు వస్త్రాలను అన్యమత ప్రచార స్లోగన్ ముద్రించి ఉన్న కవర్లలో పెట్టి ఇవ్వడం కలకలం రేపుతోంది. భక్తుడి ఫిర్యాదుతో అన్యమత ప్రచారం వెలుగులోకి వచ్చింది. రామయ్య దర్శనానికి వచ్చిన గుంటూరుకు చెందిన భక్తులు రెండు చీరలను కొనుగోలు చేశారు. దుకాణంలో పని చేస్తున్న వారు వీటిని రెండు సంచుల్లో పెట్టి భక్తులకు అందించారు. కొద్దిసేపటి తర్వాత ఆ సంచులపై ఉన్న అన్యమత ప్రచార స్లోగన్ చూసి భక్తులు అవాక్కయ్యారు. ఇదేంటని అడిగితే దుకాణదారు నుంచి సరైన సమాధానం రాలేదని, దీంతో తమకు ఎదురైన చేదు అనుభవం గురించి ఆలయ అధికారికి ఫిర్యాదు చేసినట్టు భక్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఆలయ సిబ్బంది దుకాణాన్ని పరిశీలించి అక్కడ కొన్ని సంచులపై అన్యమత ప్రచార స్లోగన్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వాటిని అక్కడి నుంచి తీసేసినట్టు సమాచారం. ఆలయ ప్రాంగణంలో ఉన్న దుకాణాలపై ఆలయ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అన్యమత ప్రచార సంచులను ఏదో ఒక రూపంలో భక్తులకు అంటగట్టి అపచారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై దర్యాప్తు చేసి బాధ్యతులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం..

-మొదటిపేజీ తరువాయి

16 మంది మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకం అందుకోనున్నారు. ఇక అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

## అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు

**ముస్తాబాద్,జూన్01 (సూర్య రేఖ):** బైండ్ల ఆటపాటలతో మాదిగ డప్పుల తో,శివసత్తుల తో,గూడెం గ్రామంలో మాదిగ సంఘం పెద్ద మనుషుల ఆధ్వ ర్యంలో పోచమ్మ బోనాల పండు గను ఘనంగా జరుపుకున్నారు. చాలా రోజుల తర్వాత నిర్వహించు కున్న ఈ పండుగకు మాదిగ కులస్తు లంతా ప్రతి ఇంటి నుండి పోచమ్మ బోనము ఎత్తుకొని,భారీ ఎత్తున జనాలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘము అధ్యక్షు లు కొమ్ము రామచంద్రం పొన్నాల బాబు,తాటిపెల్లి నర్సయ్య తాటిపెల్లి రాజయ్య,తాటిపెల్లి శంకర్,ఇందురి రాజు,కొమ్ము బాలయ్య సడిమెల దేవయ్య,తాటిపెల్లి రోశయ్య,కొమ్ము మహేష్ బాబు,తాటిపెల్లి లక్ష్మీ నర్సు,సడిమెల సురేందర్,బట్టు రాజనర్సు,భూరు దేవేందర్,ఎర్రోళ్ల రాజు,తాటి పెల్లి రణధీర్,తాటిపెల్లి లింగం,భాను,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




# సంపాదకీయం

## ఆ నాటి చెలిమి ఒక కల..

అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిగా ఉన్న డోనాల్డ్ ట్రంప్ అక్టోబర్ 2024లో ఒక ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు : 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్లాదకరమైన వ్యక్తి, మంచి స్నేహపాత్రుడు' అని మెచ్చుకున్నారు. ఫిబ్రవరి 2025లో వైట్ హౌజ్‌లో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన మోదీ ఇలా చెప్పారు : 'సంపద్వంతమైన భారత్ నిర్మాణానికి మా దార్శనికత 'మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్' (మిగా). అమెరికా, ఇండియా కలిసికట్టుగా ముందుకు సాగితే అంటే మగా ప్లస్ మిగా మెగా అవుతుంది. సంపద్వృద్ధిలో మా రెండు దేశాలు గొప్ప భాగస్వాములు'. ఇండియా ప్రధానమంత్రి, అమెరికా అధ్యక్షుడు ఇరువురూ వినయంలేని మొండి పాఠశాల బాలల్లా అందరినీ ఆకట్టుకున్నారు. మరి ఇప్పుడు మోదీ, ట్రంప్‌ల మధ్య వర్ధిల్లిన ఆ దోస్తీ ఏమయింది? స్నేహోల్లాసం సెలవు తీసుకుందా? సరసత సమసి పోయిందా? మే 7, 2025 నుంచి మోదీ, ట్రంప్ పరస్పరం మాట్లాడుకోవడం లేదని నాకు విశ్వసనీయంగా తెలిసింది. మనకు తెలిసిందల్లా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ శాఖ కార్యదర్శి మార్కో రూబియో మే 9 రాత్రి మోదీతో ఫోన్‌లో మంతనాలు జరిపారని, యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని ఇరువురూ ప్రధానమంత్రిని కోరారు. ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ సంభాషణల గురించి పరోక్షంగా సూచించారు. 'అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా జరిగిన చర్చల తరువాత, భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే కాల్పుల విరమణను సంపూర్ణంగా పాటించేందుకు అంగీకరించాయని ప్రకటించడానికి చాలా సంతోషిస్తున్నాను'. మే 10 సాయంత్రం 5.25 గంటలకు వెలువడిన ట్రంప్ ప్రకటన భారతీయులను వాస్తవ పరిస్థితులకు మొరటుగా జాగరూకం చేసింది. ట్రంప్ దబాయించలేదు మే 10 సాయంత్రం 3.35 గంటలకు కాల్పుల విరమణకు ఉభయ దేశాలు అంగీకరించాయి.అది ఆ సాయంత్రం 5.00 గంటల నుంచి అమలులోకి వచ్చింది. మందహాసం చేయలేని మన విదేశాంగ శాఖ కార్యదర్శి అదే సాయంత్రం 6 గంటలకు ఈ వాస్తవాలను ధ్రువీకరించారు. (తీవ్ర బెదిరింపులతో కానప్పటికీ) తమ మధ్యవర్తిత్వం కారణంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా ఎలా చెప్పుకుంటుంది, ఎందుకు చెప్పుకుంటుంది అన్న విషయాన్ని నిశితంగా శోధించడం చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను. సహేతుకమైన కారణాలు అనేకమున్నాయి. నాలుగు రోజుల యుద్ధం జరిగిన తీరుతెన్నులు నిశితంగా చూడండి. మే 7న అల్గోరిథమ్ ఆధారిత యుద్ధాల యుగంలోకి భారత్ ప్రవేశించింది. ఒక్క సైనికుడూ భూసరిహద్దును కానీ, నియంత్రణరేఖను కానీ దాటలేదు. ఏ విమానమూ శత్రు వాయుతలంలోకి ప్రవేశించలేదు. ప్రధానాయుధాలు మిస్సైళ్లు, సాయుధ డ్రోన్‌లు తొట్ట తొలుత యుద్ధంలోకి ప్రవేశించిన భారత్‌కు సహజంగానే అనుకూలతలు ఉన్నాయి. మే 7%-%9 తేదీల మధ్య పాకిస్థాన్‌కు భారీనష్టాన్ని కలిగించింది. ఆ విజయోత్సవ వేళ యుద్ధాన్ని ఆపేందుకు ట్రంప్ జోక్యం చేసుకున్నారు. 'ఆహ్లాద కరమైన స్నేహపాత్రుడు'తో మిత్రత్వాన్ని ఆయన పక్కన పెట్టేశారు. యుద్ధానికి తక్షణమే స్వస్తి చెప్పాలని గట్టిగానే బెదిరించారు ఇండియా నిరసనలను కొట్టివేశారు. సౌదీ అరేబియా, ఖతార్ పర్యటనల్లో కూడా తన మధ్యవర్తిత్వం, యుద్ధాన్ని నిలిపివేయకపోతే ఇంకెంత మాత్రం వాణిజ్యం చేయబోమని హెచ్చరించడం వల్లే కాల్పుల విరమణ ఒప్పందం సాధ్యమయిందని ఆయన పదే పదే ప్రకటించారు. ట్రంప్ ఏమి చెప్పుతున్నప్పటికీ క్రమేపీ నెమ్మదిగా సత్యం స్పష్టమవుతూ వస్తోంది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య నాలుగు రోజుల సాయుధ సంఘర్షణల్లో ట్రంప్ జోక్యం వెనుక ఆయన కుటుంబ వాణిజ్య ప్రయోజనాలే ప్రధాన ప్రేరణగా ఉన్నాయన్నదే ఆ సత్యం. ట్రంప్ కుటుంబ క్రిప్టో కరెన్సీ కంపెనీ 'వరల్డ్ లిబర్టీ ఫైనాన్సియల్' (డబ్ల్యుఎల్ఎఫ్) పాకిస్థాన్‌తో సంప్రతింపులు జరిపింది. పహల్గాం ఉగ్ర ఘాతుకం చోటుచేసుకుని నాలుగు రోజులు కూడా గడవక ముందే ఏప్రిల్ 26న డబ్ల్యుఎల్ఎఫ్ ప్రతినిధులు పాక్ ప్రధానమంత్రి, సైనిక దళాల ప్రధానాధికారితో చర్చలు జరిపి పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. మే మొదటివారంలో సాయుధ సంఘర్షణలు ప్రారంభమై తీవ్రమవడంతో ఈ వివాదంలో జోక్యం చేసుకోకూడదన్న తన తొలి వైఖరిని ట్రంప్ విడనాడారు. మే 7 తరువాత ఉధృతంగా ప్రారంభమైన మధ్యవర్తిత్వ కార్యకలాపాలు ట్రంప్ చెప్పినట్లు ఆయన నిర్ణయాత్మక ప్రమేయంతో ముగిసాయి. డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ మధ్య దోస్తీ ఉన్నప్పటికీ అమెరికా ప్రభుత్వం భారతీయ అక్రమ వలసకారులను చేతులకు బేడీలు వేసి, కాళ్లకు గొలుసులు కట్టి స్వదేశానికి తిరిగి పంపించివేసింది. ఈ అవమానకరమైన చర్య పట్ల అసమ్మతి తెలుపుతూ ప్రధాని మోదీ ఒక్క మాటైనా మాట్లాడారా? లేదు. భారత్ నుంచి దిగుమతులపై ట్రంప్ భారీ సుంకాలు విధించారు. ప్రధానమంత్రి రవ్వంత మాటతోనైనా ఆక్షేపించారా? లేదు, లేదు. అంతర్జాతీయ ద్రవ్యనిధి రుణం విషయంలో పాకిస్థాన్‌కు అనుకూలంగా అమెరికా ఓటు వేసింది.న్యూఢిల్లీ ఏమి చేసింది? ఏమీ లేదు. భారతీయులతో సహా విదేశీ విద్యార్థులు అందరినీ హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి బహిష్కరించారు. భారత్ ప్రతిస్పందన మౌనమే కాదూ? అమెరికాలోని భారతీయ విద్యార్థులు వీసాల రద్దు ముప్పునెదుర్కొంటున్నారు. భారత ప్రభుత్వం వారికి బాసటగా మాట్లాడిందా? లేదు. విద్యార్థి వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేశారు. నిరసనగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ట్రంప్%-%మోదీ దోస్తీ ఏమయింది? అంతా గందరగోళంలోకి జారిపోయింది. భారత ప్రధానమంత్రి ఇంకెంత మాత్రం అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడితో వ్యవహరించడం లేదు. పాకిస్థాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న వందల కోట్ల డాలర్ల డబ్ల్యుఎల్ఎఫ్‌కి యజమానిగా ఉన్న ఒక కుటుంబ పెద్దతో ప్రధాని మోదీ బేరాలు ఆడుతున్నారు. స్వప్రయోజనాలకు తన సర్వాధికారాలు, ఆర్థిక వనరులను వినియోగించేందుకు ఏ మాత్రం సంకోచించని %పొటుస్%(ప్రెసిడెంట్ ఆఫ్ ది యునైటెడ్ స్టేట్స్)తో భారత ప్రధానమంత్రి వ్యవహరిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సమస్త భారతీయులు ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. కటువైన మాటలతో పాకిస్థాన్‌కు తీవ్రహెచ్చరికలు చేసిన ప్రధాని మోదీ ట్రంప్ మహాశయుడి దౌత్య రాజకీయానికి నిజంగానే అమిత కలవరపాటుకు గురయ్యారు. పాకిస్థాన్ ఇంకెంత మాత్రం తేలిగ్గా లొంగిపోయే శక్తి కాదు. దానికి చైనా సైనిక మద్దతు, అమెరికా దౌత్య మద్దతు ఉన్నది. ఇండియా ఇప్పుడు తన సైనిక వ్యూహాన్ని సరికొత్తగా రూపకల్పన చేసుకోవాలి. అంతే కాదు తన అమెరికా విధానాన్ని కూడా మళ్లీ కొత్తగా రూపొందించుకోవాలి. ఇవి మూలమట్టుగా జరగాలి.

# ఆకాంక్షకు తగ్గ అభివృద్ధి జరిగిందా



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదకొండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావ లక్ష్యం ఏ మేరకు నెరవేరిందన్న మూల్యాంకనం చేయాల్సి ఉంది. రాష్ట్రం కోసం జరిగిన పోరాటం చరిత్రాత్మకమైనది. ఈ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రాన్ని ఇవ్వాలనే డిమాండ్ చేశాయి. ఆ రకంగా చూసినప్పుడు తెలంగాణ మలిదశ ఉద్యమం విలక్షణమైనది. ఇటీవలి కాలంలో అత్యంత శాంతియుతంగా జరిగి సజావుగా లక్ష్యాన్ని సాధించిన ఉద్యమం ఇదే. శ్రీకాంతాచారి లాంటి యువకులు ఆత్మబలిదానం చేసుకున్నప్పటికీ హింసకు ఏ మాత్రం తావు లేకుండా జరిగిన ఉద్యమం ఇది. ఆధునిక పోరాటాలకు ఇదొక మోడల్. నిజానికి తెలంగాణ చరిత్ర పోరాటాలమయం. 1945లో సాయుధ పోరాటాన్ని జరపాల్సిన పరిస్థితుల్ని ఎదుర్కొన్నది తెలంగాణ. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కూడా ఇక్కడ భావనాత్మక సంఘర్షణ తొణికిసలాడింది. 1948 సెప్టెంబర్ 17 విలీనం%-% ఇక్కడి ప్రజలకు ఒక గుర్తుంచుకోవలసిన రోజు. 1952 దాకా దాదాపు మిలిటరీ పరిపాలనే కొనసాగింది. ఇంకొక ప్రధాన ఘట్టం 1956లో ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం. తదనంతరం 1957లో ముల్కీ ఉద్యమం కూడా విద్యావంతులను పట్టి కుదిపేసింది. దీని వైఫల్యసాక్ష్యంగా 1969లో 'జై తెలంగాణ' ఈ ప్రాంతాన్ని అట్టుడికేటట్టు చేసింది. 2000 సంవత్సరం నుంచి మొదలైన మలిదశ ఉద్యమం ఈ పోరాటాల మేలిమిని స్వీకరించిందన్నట్టుగా అత్యంత శాంతియుతంగా నడిచి, ఖచ్చితమైన లక్ష్యాన్ని చేరుకొని ఒక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. అయితే తెలంగాణ ఎందుకు ఏర్పడిందో ఆ లక్ష్యసాధన తొవ్వలోనే నడుస్తున్నదా అని ప్రశ్నించుకోవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణ భాషకు న్యూనత లేకుండా పోయింది, గౌరవం పెరిగింది. ఏ సినిమాలలో తెలంగాణ భాష చిన్నతనానికి గురైందో, అదే తెలుగు సినిమాలలో తెలంగాణ భాషను హీరోలు కూడా మాట్లాడడం మొదలైంది. తెలంగాణ భాష ఉన్న సినిమాలే హిట్ అవ్వడం కూడా ఎవరూ కాదనలేని సత్యం. తెలంగాణలో ప్రపంచ తెలుగు మహాసభలు ఇక్కడి సాహిత్య వాతావరణాన్ని ఉద్దీపింపజేశాయి. భౌతికపరమైన అభివృద్ధిని కూడా గమనించవలసి ఉంది. హైదరాబాదు, దాని పరిసరాలలో రోడ్లు విస్తరించబడ్డాయి. ఫ్లైవర్లు నిర్మించబడ్డాయి. అండర్ పాస్‌లు కొత్తగా తొవ్వబడ్డాయి. ఇరవైనాలుగు గంటలు విద్యుత్ సరఫరా నిరాఘాటంగా జరిగింది. ఇవి కాకుండా ప్రధానంగా తెలంగాణ ఉద్యమం ముందుకు తీసుకు వచ్చిన ఒక నినాదం నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ మూడు రంగాలలో ఆశించిన మేరకు అభివృద్ధి జరిగిందా అనే ప్రశ్నకు ఏకవాక్య సమాధానం లేదు. మిషన్ కాకతీయ లాంటి పథకాల ద్వారా చెరువులను కాలువ నీటితో నింపడం, వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం జరిగింది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటి సరఫరా చేయాలనే ప్రయత్నం కొంతమేరకు సఫలీకృతమైంది. ఈ చిన్న విజయాలను అపహాస్యం చేసే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఇక నిధుల విషయానికి వస్తే రాష్ట్రంలోని ఆర్థిక వనరులన్నీ మన రాష్ట్రానికే వాడుకునే సౌకర్యం ఒకటి ఉందని సంతోషపడవచ్చు. కానీ కేవలం రూ.75 వేల కోట్ల అప్పుతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం, ఈ రోజు ఆరు లక్షల 70 వేల కోట్లకి చేరుకుందని తలుచుకున్న ప్రతి విద్యావంతుడు ప్రభుత్వాన్ని తప్పు పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక అస్తవ్యస్తతను తప్పించుకోవడానికి ఉద్యోగుల విరమణ వయసును 58 నుంచి 61కి పెంచడం ఎవరూ కాదనలేని వాస్తవం. ఇక మూడవ ప్రధాన నినాదం నియామకాలు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల, మైనారిటీల గురుకులాలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యను అందించే లక్ష్యంలో భాగంగా ఉపాధ్యాయులను, లెక్చరర్లను కొంతమందిని నియమించారు. నీటిపారుదల శాఖకు కొంతమంది సహాయ ఇంజనీర్లను కూడా నియమించారు. రెవెన్యూ శాఖను గ్రామస్థాయిలో తొలగించడంలో భాగంగా వ్యవసాయ శాఖకు వ్యవసాయ అధికారులను, వ్యవసాయ విస్తరణ అధికారులను కొంతమందిని నియమించారు. కానీ గ్రూపు వన్, టు, త్రీ నియామకాలు ఏవీ చేపట్టకపోవడం నిరుద్యోగ యువతకు అశనిపాతంగా మారింది. ఇప్పుడిప్పుడే గ్రూప్ వన్, టు, ఉద్యోగాలు నియమించే ప్రక్రియలో పురోగతి కనిపిస్తున్నది. ఏ స్థాయిలో ఉద్యమ ఆకాంక్షలు ఉండేవో ఆ స్థాయిలో అభివృద్ధి జరిగింది అని మాత్రం చెప్పలేం. లాభ నష్టాలతోపాటు ప్రత్యేకంగా చెప్పవలసిన ఇబ్బందికరమైన పరిస్థితులు కూడా రాష్ట్ర ఆవిర్భావానంతరమే సృష్టించబడ్డాయి. పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా విభజించడం శాస్త్రీయ దృక్పథంతో చేసిన వికేంద్రీకరణ అనిపించుకుంటుందా అన్నది పెద్ద ప్రశ్న. పది మండలాలు కలిగిన ములుగు లాంటి జిల్లాలు, 30 మండలాలు కలిగిన నల్లగొండ లాంటి జిల్లాలకు ఒకే స్థాయి కలిగిన అధికార యంత్రాంగాన్ని నియమించడం ఎంత మేరకు సబబు? అన్ని జిల్లాలు చేసినప్పుడు వాటికి సరిపడా ఉద్యోగ నియామకాలు చేయలేదు. కేవలం 10 మండలాలు ఉన్న జిల్లాలకు కూడా అదే స్థాయి ఐడీఓసీలను నిర్మించడం ప్రజాధనాన్ని సద్వినియోగపరచడమేనా అనే ప్రశ్న కూడా ఉంది. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా తొలగించడం భవిష్యత్తులో మరిన్ని సమస్యలను తెచ్చే నిర్ణయం. ఇప్పుడు గ్రామానికి రెవెన్యూ రికార్డుల సజీవచిట్టా పహాణి లేదు. వాటిని నిర్వహించే వీఆర్ఓ లేడు. అటు గ్రామాధికారికి ఇటు తహసిల్దార్‌కు సహకరించే గ్రామ సేవకులు కూడా లేరు. ఇంతగా గ్రామ రెవెన్యూ వ్యవస్థను నిర్మూలించడం భారతదేశంలో ఇంకే రాష్ట్రంలోనూ జరగలేదు. దీన్ని పునర్నిర్మించడం కూడా అంత సులభం కాదు. ఇట్లా ఆలోచించినప్పుడు తెలంగాణ పరిపాలన మీద ప్రభుత్వాలు మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పక తప్పదు.

# ఆర్థిక వ్యవస్థపై అంకెల గారడీ




భారతదేశం 4 ట్రిలియన్ల డాలర్ల జిడిపి మార్క్‌ను దాటి, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది గొప్ప విజయమని వేడుక చేసుకుంటున్నారు. కానీ నిశితంగా పరిశీలిస్తే ఆనందాన్ని తగ్గించే ముఖ్యమైన ఆర్థిక సవాళ్లు వెల్లడవుతాయి. ఈ వృద్ధి చేరిక గురించి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. తక్కువ తలసరి జిడిపి ద్వారా దెబ్బతిన్న మైలురాయి భారతదేశం మొత్తం జిడిపి 1.4 బిలియన్లకు పైగా ఉన్న, అధిక జనాభాను ప్రతిబింబిస్తున్నప్పటికీ, దాని తలసరి జిడిపి వేరే కథను చెబుతుంది. భారతదేశం 2,878 డాలర్ల వద్ద ఉంది. జపాన్ 33,138 డాలర్లు, యుకె 55,000 డాలర్లు కంటే చాలా వెనుకబడి ఉంది. ఈ స్పష్టమైన అసమానత ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు సగటు పౌరుడికి చేరడం లేదని, వ్యక్తిగత శ్రేయస్సు కోట్లాది మందికి అందుబాటులో లేదు. రైతాంగం, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికమాంద్యం సంకేతాలు ఇటీవల డేటాని పరిశీలిస్తే ఆందోళనకరమైన చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. గృహ పొదుపులు ఫైనాన్షియల్ ఇయర్ 2020లో 11.61 లక్షల కోట్ల నుంచి ఫైనాన్షియల్ ఇయర్ 25లో 6.52 లక్షల కోట్లకు పడిపోయాయి. ఇది తగ్గిన ఆర్థిక భద్రతను సూచిస్తుంది. ఫైనాన్షియల్ ఇయర్ 25 లో బంగారంపై రుణాలు 71% పెరుగుదల చాలా మంది భారతీయులు ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఆస్తులు రద్దు చేస్తున్నారు అని సూచిస్తుంది. వినియోగదారు మార్కెట్ కూడా ఇబ్బందిపడుతున్నాయి. ఫైనాన్షియల్ ఇయర్ 2025లో ఆటో అమ్మకాలు 6% స్వల్పంగా పెరిగాయి. ద్విచక్ర వాహనం, వినియోగ వస్తువులు (ఎఫ్ఎంసిజి) అమ్మకాలలో మందగమనంతోపాటు, బలహీనమైన డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఆర్థిక బాధ, మానవ నష్టం ఈ సవాళ్ల మానవ నష్టం ఆందోళనకరమైనది. ఆర్థిక సంక్షోభం రోజుకు 19 ఆత్మహత్యలతో ముడిపడి ఉంది. ప్రతి గంటకు ఇద్దరు రైతులు తమ ప్రాణాలను బలిగొంటారు. ఈ గణాంకాలు వ్యవసాయంలో లోతుగా పాతుకుపోయిన సమస్యలను విస్తృతమైన ఆర్థిక ఒత్తిడిని సూచిస్తున్నాయి. అప్పు, నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి లక్ష్యంగా చేసుకున్న జోక్యాల అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. మధ్యతరగతి పోరాటాలు, తక్కువ వేతనాలు భారతదేశ మధ్యతరగతి, తరచుగా ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా పరిగణించబడుతుంది. తీవ్ర ఒత్తిడిలో ఉంది. సగటు మధ్య తరగతి ఆదాయం సంవత్సరానికి రూ. 2.6 లక్షలు (నెలకు రూ. 22,000). ఇది 1820లో వలస రాజ్యాల ముందు భారతదేశంతో పోల్చదగిన స్థాయి. ద్రవ్యోల్బణంతో కలిసిన ఈ స్తబ్దత కొనుగోలు శక్తిని తగ్గించింది. అదనంగా, భారతదేశం సగటు గంట వేతనం ప్రపంచవ్యాప్తంగా ఐదవ అత్యల్ప స్థానంలో ఉంది. ఇది నైపుణ్యం కలిగిన, నైపుణ్యం లేని కార్మికులను తక్కువ ఆదాయ చక్రంలో బంధిస్తుంది. వ్యవస్థాగత సమస్యలు కఠినమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆర్థిక కథనం వ్యవస్థాగత సవాళ్లతో మరింత క్లిష్టంగా ఉంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉద్యోగాలకు పెరుగుతున్న డిమాండ్ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర నిరుద్యోగాన్ని సూచిస్తుంది. జనాభాలో దాదాపు 60% మంది 800 మిలియన్లకు పైగా భారతీయులకు ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ విస్తృతమైన పేదరికం, ఆహార అభద్రతను హైలైట్ చేస్తుంది. సమగ్ర వృద్ధికి పిలుపు భారతదేశంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం గర్వకారణం అయినప్పటికీ, జీవన ప్రమాణాలను మెరుగుపరచకపోతే జిడిపి పరిమాణం మాత్రమే ఖాళీ కొలమానం అని నిపుణులు తెలుపుతున్నారు. ప్రజల శ్రేయస్సులో పురోగతికి సరైన అర్థం ఉండాలి. దేశంలో కోట్లాది మంది ప్రాథమిక అవసరాల కోసం పోరాడుతుంటే, దేశం నాలుగవ పెద్ద ఆర్థిక వ్యవస్థ అయింది అని సంబరపడాలా?.విధాన నిర్ణేతలు సమగ్ర వృద్ధిని నిర్ధారించడం, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడం ఆదాయ అసమానతలను పరిష్కరించడం వంటి సవాలును ఎదుర్కొంటున్నారు. ఈ ప్రయత్నాలు లేకుండా, భారతదేశ ఆర్థిక మైలురాయి దాని పౌరుల వాస్తవాల నుండి డిస్‌కనెక్ట్ చేయబడిన గణాంకాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఆహారం, పర్యావరణం, మెరుగైన జీవనం, సాధికారత వైపు అడుగులు వేయకుండా కేవలం అంకెల గారడీ నమ్ముకొని సంబరపడితే తీవ్ర అనర్థాలకు దారితీస్తుంది. వాపును చూసుకొని బలమనుకుంటే అంతే సంగతి.

## అందరికీ అమృతాహారం పాలు

నేడు పాలు లేదా పాల ఉత్పత్తులు వినియోగించని కుటుంబాలు లేవు. భారత్‌లో పాల వాడకం ఓ వారసత్వ సంపదగా, ఆరోగ్య ప్రదాయినిగా, కుటుంబ సభ్యుల అమృతాహారంగా నేటికీ ప్రముఖ స్థానాన్ని పొందింది. పాలను నేరుగా తాగడం, టీ రూపంలో వాడడం, పెరుగు/మజ్జిగ అన్నంలో భాగం కావడం, పాల నుంచి తయారు చేసిన తీపి పదార్థాలను తినడం, పాలతో తయారైన శీతల పానీయాలు వాడడం, నెయ్యి లేదా వెన్న వినియోగించడం సర్వసాధారణంగా కనిపిస్తుంది. వైజ్ఞానిక శాస్త్రం, సుస్థిరాభివృద్ధి, సామాజిక ప్రభావం, డిజిటల్ విప్లవం, ఇన్నొవేషన్, ప్రజారోగ్య విభాగాల ప్రత్యక్ష ప్రభావం పాల ఉత్పత్తుల రంగాలపై పడుతున్నాయి. పాల ఉత్పత్తులు పెరగడంతో భారత్‌లో శ్వేత విప్లవం ఊపందుకుంది. నేడు శ్వేత విప్లవంతో పాటు హరిత, పరిశుభ్రత, భవిష్యత్తుకు అనుకూల అడుగులు పడుతున్నాయి. 1992లో ప్రపంచ పాల ఉత్పత్తి 524 మిలియన్ టన్నులు ఉండగా, 2024లో 979 మిలియన్ టన్నుల వరకు పెరిగింది. కేవలం భారత్‌లోనే 2023 - 24లో పాల ఉత్పత్తి 239.3 మిలియన్ టన్నులుగా నమోదు అవుతూ ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి చేసే దేశంగా నిలుస్తున్నది. గత దశాబ్ద కాలంలో భారత్‌లో పాల తలసరి ఉత్పత్తి 48 శాతం పెరగడం గమనించారు. పాలను ఉత్పత్తి చేయడం, డైరీ ఉత్పత్తులను అందుబాటులోకి తేవడం, అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా పేద పిల్లలకు పాలను అందుబాటులోకి తీసుకురావడం నిరంతరం జరగాలి. భారతీయుల భోజనంలో పాల పదార్థాలు ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ల్యాప్ టాప్ అందజేత





**విద్యార్థులు ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలి..**
**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,జూన్ 01(సూర్యరేఖ)** కాసిపెట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు సుజాత,ల కుమారుడు ఆశ్రిత్ ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ క్యాంప్ కార్యాలయంలో శాలువతో సన్మానించి ల్యాప్ టాప్ ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థుల ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు.విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసాని కి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జాతీయ స్థాయి జెఈఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల ఆశ్రిత్ ని భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబ రిసి విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని, ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందజేసింద న్నారు. ఏల్లప్పుడూ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ... మా మండలం నుండి సెంట్రల్ యూనివర్సిటీలో విద్యానభ్యసించే ఆశ్రిత్ ని అభినందించారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని తీగల శ్రీనివాస్ రావు కాసిపేట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డిఓ హరికృష్ణ,కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి మైదం రమేష్ నాయకులు మెరుగు శ్రీనివాస్,విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసవారి మైసమ్మ,పోచమ్మ దేవతల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా




**ఉప్పల్,జూన్01(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో శ్రీసవారి మైసమ్మ,పోచమ్మ దేవతల కళ్యాణ మహెూత్సవ వేడుకకు ముఖ్యఅతిథిగా రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు వంగాల సంతోష్ గుప్తాను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఆది సత్యనారాయణ,ఎంఎస్.శంకర్ యాదవ్,పెట్టం శైలేందర్,పలుగుల అంజయ్య పటేల్,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,దర్శనల సుధాకర్ పడిగం నాగేష్, ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా




### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మెగా హెల్త్ క్యాంపులో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూన్ 01(సూర్యరేఖ)**తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం రామంతపూర్ డివిజన్ పరిధిలోని నేతాజీనగర్ కమ్యూనిటీహాల్ లో మ్యాటిక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో దివంగత నేత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ. మానవుడు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని సాధిస్తారని,ప్రతి మనిషి మంచి ఆహారం తీసుకొని వాకింగ్ ఎక్సర్సైజ్ చేసి ఆరోగ్యానికి కాపాడుకోవాలని,ప్రతి ఒక్కరూ ఫ్రీ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు,బాబు యాదవ్,బోసానీ పవన్ కుమార్,చాంద్ పాషా,నరేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కావేరినగర్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూన్01(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని అదివారం కావేరినగర్ లో కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఉప్పల్ డివిజన్ లోని అన్ని కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తున్నట్టు గా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఉప్పల్ డివిజన్ కు కోట్లాది రూపాయలను తీసుకువస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ వెల్లడించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డిని అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కావేరినగర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,వై.కే.నాయుడు బ్రహ్మయ్య డీవీకే. వరప్రసాద్,సల్లా ప్రభాకర్ రెడ్డి, గౌరిగ మహేష్ వాసవి,రజిత,బాల్ రెడ్డి,సిహెచ్. వెంకటేశ్వరు లక్ష్మరెడ్డి రవి చందర్,ముత్తయ్య,వినోద్ కుమార్ సత్యనారాయణ రాధ వినోద మల్లేశ్వరి,లక్ష్మి సంధ్య,రేణుక,సునీత,అమృతకాలనీ వాసులు పాల్గొన్నారు.

## గోల్కొండ బోనాల ఉత్సవాలను జయప్రదం చేయటానికి తమవంతు సహకారాలు అందిస్తాం..

**సాయిబాబాచారి**




**నాంపల్లి,హైద్రాబాద్,జూన్01(సూర్యరేఖ)** గోల్కొండ కోట జగదాంబ మహంకాళి ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్గా కొంటేపూడి చంటిబాబు ఎన్నికైన సందర్భంగా గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారి ఆలయ సలహాదారు సాయిబాబాచారి,పూజారులు సురేష్ చారి,శ్రీకాంతచారి,లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమును అందజేసి,శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పటు చేసిన సమావేశంలో సాయిబాబాచారి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నెల రోజుల పాటు జరిగే గోల్కొండ కోట జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను జయప్రదం చేయడానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత ఉస్మాన్,కమిటీ సభ్యులు సింగిజొగి యాదగిరి,నాగులపల్లి శ్రీకాంత్,దాసరి అనీత,సంతోష్ కుమార్ గౌడ్ ఆకుల ప్రదీప్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ జనప్రియ టౌన్ షిప్ లోని డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం..

**గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్**




**ఉప్పల్,జూన్ 01(సూర్యరేఖ)** గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ బస్తీ పర్యటన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్లాపూర్ డివిజన్ లోని జనప్రియ టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు,టౌన్ షిప్ వాసులతో కలిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా ఉన్న ప్రధాన డ్రైనేజీ సమస్యను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వారి సహకారంతో అతిత్వరలో సమస్యను పరిష్కరిస్తామని సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి,జనప్రియ టౌన్ షిప్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ,గణేష్ ఆంథోనీ దయాకర్ రెడ్డి,పోశెట్టి అశోక్ మూర్తి,కాలనీ సభ్యులు,స్థానిక వాసులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం






**ఉప్పల్,జూన్ 01(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లో సాయిరామ్ స్కూల్ లైన్, నవరంగ్ గూడ వెంకటరెడ్డినగర్,శ్రీనివాసపురం కాలనీల రోడ్ల అభివృద్ధికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో సుమారు రూ. 5.55 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో కాలనీవాసులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ... ఏ సమస్య ఉన్న పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యని పరిష్కరిస్తారని పేర్కొన్నారు. హబ్సిగూడ డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి హబ్సిగూడ డివిజన్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి,హబ్సిగూడ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య బాబు,సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి,వెలుగుగుట్ట దేవస్థానం డైరెక్టర్ మురళి ముదిరాజ్ మల్లు నాయక్,యూత్ కాంగ్రెస్ హబ్సిగూడ అధ్యక్షులు వాసు,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జహంగీర్, రామాలయం టెంపుల్ డైరెక్టర్ సంపత్ మల్లయ్య,అల్లం కొమురయ్య అభయాంజనేయ స్వామి డైరెక్టర్ రఘు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సురేష్ చైతన్య భాను,ప్రకాష్, సిద్ధులు సోమయ్య టిల్లు, నాగచారి సంజీవ్, ముస్తఫా భాస్కర్ అరుణ్ పి.ఎస్.కాలనీ మొగలి సురేందర్,శంకర్ రెడ్డి లింగారెడ్డి శివ చోట పాషా, నయీమ్ సుమిత్ మహిళా నాయకులు లక్ష్మి,గోవింద్ ధనలక్ష్మి పావని స్వాతి నీలిమ రజియా బస్తీ వాసులు శ్రీనివాస్ రెడ్డి,హనుమంత్ రావు సాదిక్ హేమంత్ పిచయ్య,మమతా నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరాఘవేందర్ నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్






**ఉప్పల్,జూన్ 01(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆదివారం శ్రీరాఘవేంద్రనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి అభ్యర్థన మేరకు కాలనీలో వివిధ శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.పర్యటనలో భాగంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...కాలనీలోని లోతట్టు ప్రాంతాలలో వర్షం నీటి నిలువలతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని,కాలనీలోని సిసి రోడ్లు బాగా దెబ్బతిన్నాయని కొత్త స్టార్మ్ వాటర్ డ్రైన్,లకు,సిసి రోడ్లకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది.అదేవిధంగా కాలనీ వాసులకు రెండు మూడు నెలల్లో కాలనీలోని అన్ని పనులు పూర్తి చేస్తానని,ప్రజలకు వర్షాకాలంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపడతానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి.ఈ. వెన్నెలగౌడ్, ఏ.ఈ.రాధిక,వాటర్ వర్క్స్ ఏ.ఈ. సత్యనారాయణ సిబ్బంది ఉపేందర్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి,కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణగౌడ్,బాలు, బంటి గౌడ్,శ్యామ్,అశోక్ చారి, కాలనీ అసోసియేషన్ సభ్యులు యాకోబురెడ్డి, సత్యనారాయణ గౌస్ కృష్ణయ్య గోవర్ధన్,విట్టల్ రెడ్డి,మురళి,కృష్ణారెడ్డి,బద్రి, వెంకటేశ్వరరావు గోపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి వి.రజితరెడ్డి, జయసుధ ఝాన్సీలక్ష్మి కమల పద్మిని,రమాదేవి, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసవారి మైసమ్మ పోచమ్మ కళ్యాణ మహోత్సవంత్సవం





## ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జూన్ 01(సూర్యరేఖ)** రామంతపూర్ శ్రీనగర్ కాలనీలోని శ్రీసవారి మైసమ్మ పోచమ్మ దేవాలయంలోని స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఆదివారం జరిగిన స్వామివారి కల్యాణం మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఈ సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.కార్యక్రమంలో కాలనీ సభ్యులు శాబత్ వెంకటరామకృష్ణ సత్యనారాయణ గోపాల్ సతీష్, ముత్తు స్వామి శ్రీనివాస్ మధు శేఖర్ శ్రీనివాస్, రఘు ప్రవీణ్ రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఫిక్,వలపు శ్రీకాంత్ యాదవ్ ఉపేందర్ రెడ్డి,జలీల్ పాషా సందీప్ పెంటయ్య జంగారెడ్డి ముత్యాల జంగయ్య జంగయ్య సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన..




**ఉప్పల్,జూన్ 01(సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామం శ్రీదత్త సంగీత నృత్య కళాశాల గురువు దుర్గ భవాని శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మహాగణపతిమ్,బ్రహ్మాంజలి,అదిగో అల్లదిగో, తిల్లాన,చేరి యశోదకు,కృష్ణ శబ్దం,హిందోళ తిల్లాన, చక్కని తల్లికి,గరుడగమనా,కృష్ణ కృష్ణ, కొలువైఉన్నడే,ఒకపరి కొకపరి, వచ్చెను అలమేలుమంగా,తరంగం,మొదలైన అంశాలను తపస్వి కావ్య సాన్విక సిరి,చందన,లక్ష్మి సహస్ర, ఆరాధ్య సాయి కీర్తన,లక్ష్మి మేఘన,వల్లి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొమ్మట బాబు



**నిజాంపేట,జూన్01(సూర్యరేఖ)** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డైనమిక్ లీడర్ స్థానిక ఎమ్మెల్యే రోహిత్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో గుర్తించి కాంగ్రెస్ పార్టీలో ఏ వర్గాని కైనా న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమవుతుందని దళితుడైన నన్ను గుర్తించి నిజాంపేట గ్రామ అధ్యక్షునిగా కొమ్మాట బాబు,ను ప్రకటించినందుకు స్థానిక ఎమ్మెల్యే,కుమైనంపల్లి హనుమంతంరావు,నిజాంపేట మండల నాయకుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదు సంవత్సరాల నుండి ఉపసర్పంచ్ బాధ్యతలు స్వీకరించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాను. ఇప్పుడు మరింత బాధ్యతలు అప్పచెప్పినందుకు అన్ని వర్గాలను అన్ని మతాలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి ఐదు సంక్షేమ పథకాలు రైతులకు రుణమాఫీ,రైతు భరోసా అందించి చరిత్రలో నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీదే,అని స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం,500కే సిలిండర్,200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు.రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో అభిషేక కార్యక్రమాలు..



**నిజాంపేట,జూన్01(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి అంజాగౌడ్ మాట్లాడుతూ. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అయినటువంటి ఎల్లమ్మ తల్లిని చుట్టూ ముట్టు గ్రామ ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారికి ఒగ్గు కళాకారుల డప్పుచప్పులు, శివసత్తుల పూనకాల మధ్య పట్నాలతో పాటు ధూప దీప నైవేద్యాలు ఓడి బియ్యం,సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారిని మంగళ వారం, గురువారం,ఆదివారం,మూడు వారాలలో అమ్మవారిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారన్నారు.

# పూరి జగన్నాథుడుని దర్శించుకున్న భాజపా డైనమిక్ లీడర్ గుర్రం శివశంకర్




**నాంపల్లి,హైద్రాబాద్,జూన్01(సూర్యరేఖ)** చార్‌ధామ్ యాత్రలో ఒకటైనా పూరి జగన్నాథ ఆలయంను భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ పార్టీ అనుబంధ ఓబిసి మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి,సీనీయర్ నాయకులు గుర్రం శివశంకర్ భక్తి శ్రద్ధలతో పూరి జగన్నాథుడిని దర్శించుకున్నాడు.ఈ సందర్భముగా చరవాణిలో మాట్లాడుతూ..పూరీ జగన్నాథ ఆలయం గర్భగుడి లో కొలువైన దేవతామూర్తులను దర్శించుకునేందుకు భక్తులకు తరచుగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని..వాటిని తగ్గించేందుకే ఈ కొత్త విధానంలో భక్తులు ప్రస్తుతం ఉన్న ద్వారం నుంచి జగన్నాథ ఆలయంలోకి ప్రవేశిస్తారని దర్శనం పూర్తయిన తర్వాత భక్తులు బయటికి వెళ్లేందుకు రెండు వేర్వేరు దారులు ఉంటాయని తెలిపారు.ఈ ప్రాంగణంలో ఉన్నప్పుడు చూడటానికి ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, రోజులో ఏ సమయంలోనూ ఆలయం నీడ నేలపై పడదని ఆలయం పైభాగంలో ఎక్కువగా అమర్చబడిన సుదర్శన చక్రం క్రింది నుండి చూసినప్పుడు అన్ని దిశల నుండి ఒకేలా కనిపిస్తుందన్నారు. మందిరం ద్వారాలలోకి ప్రవేశించిన తర్వాత సముద్రపు అలల శబ్దం పూర్తిగా పోతుందని ఆలయం నుండి బయటకు వచ్చిన తర్వాత మాత్రమే వినబడుతుందని ఆలయంలో ఎన్నో శక్తిలున్నయన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**కామారెడ్డి,జూన్01(సూర్య రేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మొహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ చైర్మన్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్,కమిటీ సభ్యులు,అధికారుల సమక్షంలో 31 వ వార్డులో అర్హులైన 18 మందికి ఓపెన్ ప్లాట్లు ఉన్న వారికి రూ.5 లక్షలను మంజూరు చేయించారు.అలాగే నలుగురికి ఓపెన్ ప్లాట్ లో ముగ్గు పోసి పనులను పాక రవిప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రవి ప్రసాద్ మాట్లాడుతూ..18 మంది లబ్దిదారులు తొందరగా ప్రారంభిస్తే రెండవ లిస్టులో మరి కొంతమందికి ఇప్పించడానికి అవకాశం లభిస్తుందని,ఇది పేదల ప్రభుత్వమని పేదలకు నిరంతరాయంగా సహకరించే ప్రభుత్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషెర్మెన్ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## పొన్నారం జడ్పీఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మందమర్రి,జూన్01(సూర్య రేఖ)** మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరంలో 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన వేడుకలో పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి బాల్యంలో గడిపిన మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. సుదీర్ఘ కాలం అనంతరం బాల్యమిత్రులు కలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచి పోలేనిదని సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు రవి,శ్రీనివాస్ నగేష్ రాంచందర్ తిరుమల,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుపనుల విస్తరణ గురించి ఎంపీకి వినతి



**శివంపేట్,జూన్01(సూర్య రేఖ)** శివంపేట మండలంలోని చండి గ్రామం నుంచి రెడ్యా తాండా,గోమారం,లచ్చిరెడ్డిగూడెం,నవాబ్ పేట్ గ్రామాల మీదుగా అనంతారం చౌరస్తా వరకు వెళ్తున్న రెండు వరుసల రహదారి విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నందున ఆయా గ్రామాల ప్రజలు తరచు రోడ్డు ప్రమాదాలతో ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండల్ రావు,యువ నాయకులు అశోక్ సాదుల,ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతిలు అన్నారు.దీంతో పాటు ఇటీవలే కురుస్తున్న వర్షాలకు ఆ మట్టి రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారిపోయి చాలా ఇబ్బంది అవుతుందని,ఈ రెండు వరుసల రహదారి విస్తరణకు సెంట్రల్ రోడ్ ఫండ్స్ నుంచి నిధులు గత రెండు సంవత్సరాల క్రితమే విడుదలయ్యాయని,ఈ రోడ్డు పనులు ప్రారంభించి దాదాపుగా పదిహేను నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయని వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తిచేయాలని వారు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును కోరారు. ఈ మేరకు ఎంపీ నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. నాయకుల వినతి మేరకు రఘునందన్ రావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకు లు పెద్దపట్లోళ్ల వెంకట్ రెడ్డి,కాశ ఆంజనేయ చారి,ఆకుల మల్లేష్, పవన్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి..




**నిజాంపేట,జూన్01(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నరేందర్,తండ్రి మంగ్యానాయక్ 6 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,అదివారం నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్లు బాజాచంద్రం,బాపురెడ్డి,పట్టణ అధ్యక్షులు చల్మేటినాగరాజు,వెంకటస్వామిగౌడ్ మాజీ ఎంపీపీ బిజ్జాసంపత్ రంజిత్ గౌడ్,మాజీ కో- ఆప్షన్ అబ్దుల్ అజీజ్,రాములు గౌడ్ నగేష్ నాయిని లక్ష్మణ్,మహేష్,ఆంజనేయులు,బాజా తిరుమల్,బజారు తిరుమల గౌడ్,స్వామిగౌడ్, ఫాజిల్,తదితరులు పాల్గొన్నారు.

## షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..



**నిజాంపేట,జూన్01(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన దుబ్బాక ఆర్టిసి ఎంప్లాయ్ జీడి శివకుమార్ గౌడ్,అమ్మానాన్న జీడిశ్యామల,లక్ష్మణ్ గౌడ్,ల షష్టిపూర్తి కార్యక్రమంలో నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుపంజా మహేందర్ నసీరుద్దీన్ వై.వెంకటేశం భూమా గౌడ్, ఓడిఎఫ్ యాదగౌడ్,తమ్మలి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## లెదర్ పార్క్ పట్టణ,జిల్లా జేఏసీ అడహాక్ కమిటి ఏర్పాటు..



**మందమర్రి,జూన్ 01(సూర్యరేఖ)** లెదర్ పార్క్ సాధన సమితి ఆధ్వర్యంలో లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ మందమర్రి పట్టణ,మంచిర్యాల జిల్లా జె.ఏ.సి,లను ఎన్నుకున్నామని లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుగూరి విజయ్ కుమార్ తెలిపారు.పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన సమావేశంలో మందమర్రి పట్టణ జేఏసీ కన్వీనర్ గా నెరువట్ల శ్రీనివాస్,కో- కన్వీనర్లుగా మంతెన సుమన్, ముల్కల రమేష్,కే.రామకృష్ణ నందిపేటరాజు,నెరువట్ల సుజిత్,గడ్డం అనిల్,కోలుగురి పృథ్వీరాజ్,బత్తుల సరిత,బొడ్డు వినోద,సకినాల సాయికృష్ణ,ఎంవి గుణ, కాసిపేట స్వామి,తోకల నిరోష,మందమర్రి పట్టణ జేఏసీ గౌరవ అధ్యక్షులుగా ఉప్పులేటి నరేష్,లు ఎన్నికయ్యారు.మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా పుల్లూరి లక్ష్మణ్,కన్వీనర్ గా చిప్పకుర్తి ఐలయ్య,జంగంపల్లి రామస్వామి పల్లె సమ్మయ్య, నందిపేట రవి,దరిపల్లి కనకయ్య,సిర్ర దివాకర్,నేరెళ్ల శంకరయ్య,ఎలుకలపెల్లి మల్లేష్,సుద్దాల జనార్ధన్, ఆసంపల్లి రాయమల్లు బచ్చలి నరసయ్య,వేల్పుల కిరణ్,చిలుముల కుమార్, మామిడిపల్లి ప్రకాష్, కొంకటి శ్రీనివాస్,కాసిపేట స్వామి,లను ఎన్నుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ముస్తాబాద్,జూన్01(సూర్యరేఖ):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన గూడూరు స్టేజ్ వద్ద చోటు చేసుకుంది.వివరాల ప్రకారం ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కూర సిద్ధి రాములు(55) తన ద్విచక్ర వాహనంపై ముస్తాబాద్ కు వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రాములు అక్కడికక్కడే మృతి చెందాడు.సంఘటన స్థలాన్నీ పరిశీలించిన స్థానిక ఎస్సై గణేష్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే ఏనాడు కూడా ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవు..**

**రహదారులకు కనీసం గోతులు కూడా పూడ్చలేని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మనకు అవసరమా.!**

**శుభోదయం మైలార్ దేవ్ పల్లితో సమస్యల పరిష్కారం..**

**డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**






**రాజేంద్రనగర్,జూన్01(సూర్యరేఖ)** శుభోదయం మైలార్ దేవ్ పల్లి కార్యక్రమంతో డివిజన్‌లో సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపుతామని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా క్షేత్ర స్థాయిలో పర్యటించి తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వివరించారు.అందులో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఆపోకాలనీ (ఆదర్శకాలనీ)లో పర్యటించి అక్కడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.బస్తీలో రోడ్డుకు ఇరువైపులా చెత్తచెదారం వేయడం జరుగుతుందన్నారు.దీంతో స్థానికంగా అంటురోగాలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. మంచినీటి పైప్ లైన్లు ప్రతి వీధిలో లేకపోవడం అందరూ ఒక్కదగ్గరనే అన్ని కనెక్షన్స్ ఉండడంతో వర్షాలు వచ్చినప్పుడు డ్రైనేజ్ లీక్ అయి మంచి నీటి పైప్ లైన్లోకి డ్రైనేజ్ వాటర్ కలిసి మంచినీరు కలుషితం అవుతుందన్నారు.ఈ మేరకు పైపులైన్ సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే బస్తీలో పూర్తి కానీ రోడ్ నిర్మాణం పనులు అస్తవ్యస్తంగా అసంపూర్తిగా ఎక్కడివి అక్కడే వదిలేశారన్నారు. రోడ్ వేసే అధికారులు కనీసం రోడ్డుకు,రోడ్డుకు మధ్య ఉన్న లింక్స్ కూడా కలపలేదన్నారు.చిన్న చిన్న ప్యాచ్ వర్కులను కూడా చేయడం లేదన్నారు.ఇక్కడి ప్రజలు నిత్యం సమస్యల మధ్యలో బ్రతుకు వెల్లదీస్తున్నారన్నారు. వారి పొట్టకూటి కోసం రోజు చాలీచాలని జీతాలకు చిన్న చిన్న కంపెనీలో కూలి పని చేసేవారే అధికంగా నివసించే ప్రాంతం కావున అధికారులే ఆ బస్తీలల్లో పర్యటించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సరైనా చర్యలు తీసువాలన్నారు.ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మంజూరైన ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. సాధ్యమైనంత త్వరగా ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. డివిజన్ ప్రజల్ని,ప్రజా సమస్యల్ని పట్టించుకోకుండా గాలికి వదిలేసిన వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అంటూ ఘాటు విమర్శలు చేశారు.ఎమ్మెల్యే ఏనాడు కూడా ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవని వ్యాఖ్యానించారు. రహదారులకు కనీసం గోతులు కూడా పూడ్చలేని ఎమ్మెల్యే మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ గుప్తా,యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్ రాముయాదవ్,రాజేష్ యాదవ్ మైసిరెడ్డి ఎడ్లకాడి సూర్యం,జి. రాజు ప్రవీణ్ చిరంజీవి రాజు జగదీష్ సరిత మహేష్ భూదేవి అరుణరెడ్డి వెంకటరమణ,అశోక్ కుమార్ సునీల్ కార్తీక్ ముదిరాజ్,రిషి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి భరోసా కార్యక్రమం..

**సోమవారం నుంచి శుక్రవారం వరకు అందుబాటులో ప్రజా నాయకులు**

**ఉద్దాడి జగదీష్ కుమార్**



**నాంపల్లి,జూన్01(సూర్యరేఖ)** హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి కార్యకర్తల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి సోమవారం నుంచి శుక్రవారం తెలంగాణ బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,సీనియర్ నేతలు అందుబాటులో ఉండనున్నారని బిజెపి కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దాడి జగదీష్ కుమార్ ఓ ప్రకటనలో తేలిపారు.ఈ సందర్భంగా జగదీష్ కుమార్ మాట్లాడుతూ..2 వ తేదీ సోమవారం ఎంపీ,తెలంగాణ మాజీ మంత్రి ఈటెల రాజేందర్,3 వ తేదీ మంగళవారం ఎమ్మెల్సీ సి.అంజి రెడ్డి,4 వ తేదీ బుధవారం ఎమ్మెల్యే, కోశాధికారి పైడి.కౌశిక్ రెడ్డి,5 వ తేదీ గురువారం ఎమ్మెల్సీ,ఫ్లోర్ లీడర్ ఏవీఎన్ రెడ్డి,6 వ తేదీ శుక్రవారం ఎంపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణలు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోని పరిష్కారాలు చూపనున్నారని ఉద్దాడి జగదీష్ కుమార్ తేలిపారు.

## కొక్కిరాల సత్యపాల్ రావు మద్దతుగా దేవాపూర్ లో భారీ బైక్ ర్యాలీ




**బెల్లంపల్లి,జూన్ 0(సూర్యరేఖ)**ఓరియంట్ సిమెంట్ కంపెనీలో జరగబోయే యూనియన్ ఎన్నికల్లో కొక్కిరాల సత్యపాల్ రావు చిట్టిబాబు యూనియన్ కి మద్దతుగా పార్టీల అతీతంగా కార్మికులు,ఆదివాసీ,సోదరులు, తెలంగాణ ఓరియంట్ స్టాఫ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నంబర్ 0090-005-డీసీల్ ఏడిబి.అధ్యక్షులు కాల్వ సతీష్ రెడ్డి ఓరియంట్ సిమెంట్ కంపెనీ కార్మిక నాయకులు బొల్లు రమణ రెడ్డి గ్రామ పటేల్స్,ఆదివాసీ సంఘాల నాయకులు ముందుగా దేవాపూర్ లోని కొమరం విగ్రహానికి పూలమాలలు సమర్పించి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఓసీసీ కాలనీ,నట్టు పటేల్ గూడెం,అచ్యుత్ రావు గూడెం పెద్దగూడెం,గొల్లవాడ, రాంపూర్,పిసి రోడ్,మద్దిమడ,గ్రామాల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో కార్మిక సోదరులు గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాజేంద్రనగర్,జూన్01(సూర్యరేఖ)** ఏరా నేస్తం ఎలా ఉన్నావ్..! ఎంత కాలం అయ్యిందిరా మనం కలిసి..చాలా మారిపోయావ్..ఇప్పుడు ఎక్కడ ఉంటున్నావ్..ఏం చేస్తున్నావ్ అంటూ ఆత్మీయంగా పూర్వ విద్యార్థులు సందడి చేశారు.పూర్వ విద్యార్థులంతా ఒక్క చోట చేరడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన వేడుకలో పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి బాల్యంలో గడిపిన నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. సుదీర్ఘ కాలం అనంతరం బాల్యమిత్రులు కలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచిపోలేనిదని సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమానికి అనూష మీనాక్షి,గౌతమి రాధ మాధవి సాయికుమార్ శివసేన శివప్రసాద్ దినకర్, ప్రశాంత్,పరమేష్,తిరుమలేష్ లు నిర్వాహణ బాధ్యతలను చేపట్టారు.ఈ కార్యక్రమంలో నాటి ప్రిన్సిపల్ అరుణ ఉపాధ్యాయులు ప్రసన్నలక్ష్మి కవిత రాజశ్రీ,హేమలత,సుజాత,పద్మ శ్రీ,కరుణ శాస్త్రీ,పద్మ రాఘవల్లి కృష్ణ మూర్తి,షైనీ ప్రసన్న,విజయ్ కుమార్ బుద్ధాదేవ్,చెన్నయ్య,వినోబా చారి వెంకటేశ్వర్లు,ప్రస్తుత ప్రిన్సిపల్ కిషన్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన అదనపు కలెక్టర్ కు ఘన సన్మానం






**మందమర్రి,జూన్ 01(సూర్య రేఖ)** రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలంగా విశిష్ట సేవలు అందించి శనివారం పదవీ విరమణ పొందిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సభావత్ మోతిలాల్ ను మందమర్రి మండల తహ శీల్దార్ పి.సతీష్ కుమార్ శర్మ ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన పదవీ విరమణ ఆత్మీయ సన్మాన వేడుకలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ సబావాత్ మోతిలాల్ ఆయన సతీమణి విమల దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి,అతని కుటుంబ జీవన వైవిధ్యాన్ని,వృత్తి రీత్యా అందించిన సేవలను కొనియాడుతూ అక్షర మాలతో లిఖించిన ప్రశంసాపత్రం ఫోటోను తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మ ఆయనకు బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ పి సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అని వార్యమని,జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ రెవెన్యూ శాఖలో ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని అన్నారు.సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందినప్పటికీ ఆయన చేసిన సేవలను మరువలేనివని,రిటైర్మెంట్ కేవలం తన వృత్తికే కానీ ఆయన వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు.ఇకపై కుటుంబ సభ్యులతో స్నేహితులతో వారి శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గణపతి,పద్మజా,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# ట్రాన్స్‌ఫార్మర్లు కష్టాలు..

**యాదాద్రి భువనగిరి :** పత్తాలేని ట్రాన్స్‌ఫార్మర్లు, కనెక్షన్లు డీడీలు చెల్లించినా తప్పని పడిగాపులు అందుబాటులో లేని మెటీరియల్ ఏడాది కాలంగా పెండింగ్‌లోనే పనులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్‌బడ్జెట్ కేటాయింపులో నిర్లక్ష్యం కేసీఆర్ పాలనలో రెప్పపాటు కరెంటు పోలే.. రైతుల కోసం అనేక పథకాలు తీసుకొచ్చారు. ఎన్ని కోట్ల రూపాయల యినా లెక్క చేయకుండా ఖర్చు చేశారు. ఆయన తీసుకొచ్చిన పథకాలన్నీ సక్సెస్ కావడంతో పంటలు మస్తుగ పండినయ్.. రైతుల బతుకులు చింతలేకుండా గడిచినయ్.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కర్షకుల కష్టాలు పట్టించుకోవడం లేదు. కరెంటు కోతలు మొదలయ్యాయి.

ట్రాన్స్‌ఫార్మర్ల మీద అధికలోడు పడుతున్నది. తరచూ ట్రిప్ అవుతున్నాయి. మోటర్లు కాలిపోతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి యాదాద్రి జిల్లాలోని పలువురు రైతులు వ్యవసాయానికి కొత్త ట్రాన్స్ ఫార్మర్లు, కనెక్షన్ల కోసం డీడీలు కట్టారు. నెలలుగా గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్ల ఊసేలేదు.. ఒక్క కొత్త విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. బడ్జెట్ లేదనే సాకుతో జాప్యం చేస్తున్నారు. వాన కాలం ప్రారంభం కావడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో భువనగిరి, చౌటుప్పల్‌లో ఎకడికకడ సబ్ డివిజన్లు ఉన్నాయి. అయితే రైతులు నేరుగా వినియోగదారుల సేవా కేంద్రం ద్వారా ట్రాన్స్ ఫార్మర్ కనెక్షన్ల కోసం నమోదు చేసుకోవాలి. 25 హెచ్‌పీ ట్రాన్స్ ఫార్మర్ పొందాలనుకునే రైతులు రూ.5,787 చొప్పున మూడు డీడీలు ముగ్గురు రైతులు విద్యుత్ శాఖ పేరుతో తీయాలి. అలాగే రైతు భూమి పాసుబుక్, ఇంటి కరెంట్ బిల్, రెండు ఫొటోలు ఇవ్వడం ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు నమోదు అవుతుంది.

ఇందులో రైతులు రసీదు కూడా పొందే అవకాశం ఉంది. ఈ రసీదును ఏఈకి అందజేయడం, అనంతరం లైన్‌మెన్ ద్వారా రైతుకు ఏ మేర స్తంభాలు, వైరు అవసరమవుతుందో అంచనా వేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. పనులు మంజూరైన వెంటనే కాంట్రాక్టర్ ద్వారా అధికారులు పనులు చేయిస్తారు. జిల్లాలో సుమారు 200 ట్రాన్స్‌ఫార్మర్ల కోసం రైతులు డీడీలు చెల్లించారు. ఒక మోతూర్ సబ్ డివిజన్ పరిధిలోనే 50 వరకు ఉన్నాయి. కానీ ఒక చోట కూడా ట్రాన్స్‌ఫార్మర్ బిగించిన దాఖలాలు లేవు. రైతులు మాత్రం దిమ్మలు కట్టుకుని..



ఏర్పాట్లు చేసుకుని ఆశగా ఎదురు చూస్తున్నారు.

**మెటీరియల్ కొరత..**

జిల్లాలో కరెంట్ పనుల కోసం మెటీరియల్ కొరత తీవ్రంగా వేధిస్తున్నది. ఏ ఒక ఐటమ్ కూడా అందుబాటులో లేదు. నల్లగొండ స్టోర్ నుంచి యాదాద్రికి సామగ్రి సరఫరా అవుతున్నది. కానీ ఏడాది కాలంగా వస్తువులు రావడమే గగనం అయ్యింది. కండక్టర్, వైర్, ఐరన్, కేబుల్ తదితర మెటీరియల్ రావడం లేదు. ఆరు నెలల కాలంలో ఒక వలిగొండ సెక్షన్ కు 2కిలోమీటర్ల కండక్టర్ మాత్రమే వచ్చిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కరెంట్ స్తంభాలు సైతం లేవు. సాధారణంగా ఎండాకాలంలోనే కరెంట్ పోల్ సమస్యలు సరిచేస్తుంటారు. విద్యుత్ బాల్ లేకపోవడంతో పనులు చేయడం లేదు.

**బడ్జెట్ కేటాయించలే..**

బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో ఎన్నడూ కరెంటు కష్టాలు కనిపించలేదు. ఎలాంటి చిన్న సమస్య వచ్చినా అప్పటికప్పుడు పరిష్కరించేవారు. నిధులకు కొదువ ఉండేది కాదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ కనెక్షన్లు కూడా ఇవ్వలేని దుస్థితి దాపురించింది. వాన కాలం ప్రారంభం కావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కోసం రైతులు విద్యుత్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా లాభం ఉండటం లేదు. అధికారులు మాత్రం బడ్జెట్ లేదని, పైనుంచి రావడంలేదని చెప్పుకొస్తున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో కాంట్రాక్టర్లు ట్రాన్స్‌ఫార్మర్లను బయట కొనుగోలు చేస్తున్నారు.

**ఆరు నెలలు దాటినా ఇస్తలే..**

నేను 2024 నవంబర్ లో 29న ట్రాన్స్‌ఫార్మర్ కోసం డీడీ చెల్లించాను. ట్రాన్స్‌ఫార్మర్ వస్తుందని ఆశపడ్డాను. అందుకోసం ఏర్పాట్లు కూడా చేశాను. బిగించేందుకు దిమ్మె కట్టాం. ఆరు నెలలు దాటినా ఇప్పటివరకు ఒక అడుగు కూడా ముందుకు పడలేదు. ఇప్పటికే వానకాలం ప్రారంభమైంది.. ఎప్పుడు ఇస్తారో లేదో తెలియదు. ప్రభుత్వం రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి.

# ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభం

**ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల్లో ఫీజుల మోత**

**పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి కొనుగోలుపై కలవరం**

**ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితమే అయినా ప్రైవేట్‌పైనే మోజు**

**రైతులపై వానాకాలం పంటల సాగు భారం**

మోత్కూరు: ఎండల వేడి తగ్గి వాతావరణం చల్లబడుతుండగా, విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు జూన్ 'ఫీవర్' మొదలైంది. వేసవి సెలవులు ముగి సి మరో 12 రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. పిల్లల చదువులు, పంటల సాగు ఖర్చు తలుచుకుంటే విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు కంటిమీద కునుకు కరువవుతోంది. పాఠశాలలు, కళాశాలల్లో డొనేషన్లు, వార్షిక ఫీజులు, హాస్టల్ ఫీజులు మొదలు యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బస్సు చార్జీలు తదితర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ప్రైవేట్ విద్యారంగంపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఏటా ఫీజులు, రవాణా, ఇతర ఖర్చులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితంగా ఇస్తున్నా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నా నాణ్యమైన బోధన లభించదేమోనన్న అనుమానంతో తల్లిదండ్రులు ఆ వైపు వెళ్లకుండా అప్పు చేసైనా సరే ప్రైవేట్ విద్య వైపే మొగ్గు చూపుతున్నారు.

**ముగియనున్న వేసవి సెలవులు**

మరో 12 రోజుల్లో వేసవి సెలవులు ముగిసి విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో అడ్మిషన్ల సందడి మొదలైంది. దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఖర్చుల ఆందోళన మొదలైంది. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతున్నది. గ్రామీణ ప్రాంతా ల పాఠశాలల్లో నర్సరీ నుంచి పదో తరగతి వర కు ఆయా పాఠశాల, చదివే తరగతిని బట్టి రూ.15,000 నుంచి రూ.50,000 వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, బస్సు చార్జీలు అంటూ అదనంగా మోతమోగిస్తున్నారు. కొందరు ఎక్కువ వేతనం కలిగిన ఉద్యోగులు, ఇతర ఆదాయ వనరులు ఉన్నవారు హైదరాబాద్ లాంటి నగరాల్లో చదివిస్తున్నారు. ఇక అక్కడయితే నర్సరీకి రూ.40,000, 1వ తరగతికి రూ.లక్ష చొప్పున ఫీజు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజు, యూనిఫాం, పుస్తకాలు తదితర ఖర్చులు అదనం.



ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లోనూ కళాశాల ను బట్టి ఏడాదికి రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. ఇక ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులు కూడా భారీగానే పెరిగాయి. పిల్లలకు చదువు కొనాల్సిన పరిస్థితి ఏర్పడటంతో రైతులు, వ్యవసాయ కూలీలు, చిరుద్యోగులు, చిరు వ్యాపారుల కు జూన్ వస్తుందంటేనే ఒంట్లో వణుకు పుడుతోంది.

**రైతులపై సాగు భారం...**

రైతులకు జూన్‌లోనే వానాకాలం పంటల సీజన్ ప్రారంభమవుతుంది. మెట్ట పంటలకు దుక్కులు సిద్ధం చేయడం, విత్తనాలు కొనడం, విత్తడానికి కూలి, వరి విత్తనాల కొనుగోలు, నార్లు పోయడం, నాట్లు, ఎరువులు తదితర ఖర్చులు జూన్‌లో ఉంటాయి. ఒక్కో రైతు జూన్‌లో సాగు విస్తీర్ణాన్ని బట్టి రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. చదువుకునే పిల్లలు ఉన్న రైతులకైతే ఇటు పంటల సాగు పెట్టుబడితో పాటు అటు పిల్లల చదువులకు అయ్యే ఖర్చు ఆందోళన కలిగిస్తోంది.

**ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితంగా ఇచ్చినా**

ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం ఉచితంగా ఇచ్చినా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చదివితే పిల్లల భవిష్యత్ బాగుపడుతుందన్న భావనతో అటుగానే మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారెందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన లభిస్తే అందులో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఎందుకు పంపుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా, ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదంటున్నారు. తామే చదువుకోక చాకిరీ చేస్తున్నామని, కష్టమైనా, నిష్టూరమైనా పిల్లలను మంచిగా చదివి ంచాలంటూ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల వైపు తల్లిదండ్రులు మొగ్గు చూ పుతున్నారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల ఫీజులను, ఇతర ఖర్చులు నియంత్రిస్తే కొంతమేలు జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలి: గజ్జెలకాంతం

**హైదరాబాద్:** రేవంత్ ప్రభుత్వం ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెలకాంతం కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ ఉద్యమకారుల రౌండ్‌టేబుల్ సమావేశం హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో గల అశోక హోటల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, ఓయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెలకాంతం మీడియాతో మాట్లాడారు. ప్రతి ఉద్యమకారునికి రూ.25,000 పింఛన్, ఉద్యమకారుల అర్హతను బట్టి ఉద్యోగాలు కేటాయించాలని గజ్జెలకాంతం కోరారు. మాదిగలకు 2 మంత్రి పదవులు, తర్వాతే మాలలకు ఇవ్వాలని... చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల తరుపున అద్దంకి దయాకర్‌కి మంత్రి పదవి ఇవ్వాలని, ప్రభుత్వంలో మాదిగలకు కీలక పదవులు ఇవ్వాలని కోరారు. బహుజన బిడ్డలకు జరుగుతున్న



అన్యాయాన్ని ప్రశ్నించడానికి తాను ముందుంటానని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక అడుగు ముందుకేసి అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించారని గజ్జెలకాంతం ప్రశంసించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, ఓయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో పేదలకే సంక్షేమ ఫలాలు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాక గణేశ్వరి రవిప్రసాద్**



**కామారెడ్డి,జూన్01(సూర్య రేఖ)** కాంగ్రెస్ పాలనలో పేదలకే సంక్షేమ ఫలాలు అందేలా చూస్తున్నామని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాక గణేశ్వరి రవిప్రసాద్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాక గణేశ్వరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు వాటి ద్వారా పేదలు పొందుతున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని,కామారెడ్డిలో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు పక్కగా ప్రభుత్వం అమలు చేస్తోందని వాటిని పేదలకు అందేలా చూడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అపోహ వద్దని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు అభివృద్ధే లక్ష్యంగా ప్రజాపాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ముందుకు సాగుతుందన్నారు.గత ప్రభుత్వం పదేళ్ళుగా రేషన్ కార్డులు,ఇళ్లు జారీ చేయక సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే రాష్ర ప్రభుత్వం రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో గ్రామాల్లో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మొదటి జాబితాలో అర్హత కలిగి పేర్లు లేని నిరుపేదలు ఆందోళనకు గురికావద్దని,తన దృష్టికి తీసుకురావాలని తెలిపారన్నారు.రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగన ుందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారని అన్నారు.రాష్ట ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు.ఈ పథకం యువతను ఆర్థికంగా బలోపేతం చేసి నిరుద్యోగాన్ని తగ్గిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు ధన్యవాదాలు తెలిపారు.

## సేవలాల్ దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**రామాయంపేట,జూన్01(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో నూతన గృహ ప్రవేశానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామాయంపేట తండావాసులకు జగదాంబ మాత సేవాలాల్ దేవాలయం నిర్మాణం కొరకు తండా పెద్దలకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తరపున రూ.లక్ష విరాళంగా వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,పార్టీ నాయకులు సరాపు యాదగిరి యుగంధర్ రావు,దేమే యాదగిరి,గజవాడ నాగరాజు,చింతల యాదగిరి చింతల స్వామి,దోమకొండ యాదగిరి,వినయ్ సాగర్,ఎంపీటీసీ నాగులు యెనిశెట్టి అశోక్,దారం సంతోష్,విరాట్,విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జస్ట్ పండేగా అనుకుంటే పొరబడినట్లే..
# ఆ సమస్యలకు చెక్ పెట్టే పవర్‌హౌస్..



ఈ పండులో మనకు అధిక పరిమాణంలో విటమిన్ ఎ లభిస్తుంది. దీనితోపాటు బి1, బి2, బి3, సి-విటమిన్లు, కాల్షియం, ఇనుము, భాస్వరం వంటి ఖనిజ లవణాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి.. బొప్పాయిలో ఫోలేట్ కూడా ఉంటుంది.. ఇది చాలా ఆరోగ్యకరమైనది. అందుకే.. దీనిని సూపర్ ఫ్రూట్ గా పేర్కొంటారు. బొప్పాయిలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. దీనిని రెగ్యులర్‌గా తినడం వల్ల ఎన్నో సమస్యల నుంచి బయటపడొచ్చు.. బొప్పాయిని తినడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మంచిది.. అంతేకాకుండా.. బరువును కూడా తగ్గిస్తుంది. అందుకే.. విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండే బొప్పాయిని క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు.. బొప్పాయిలోనే మనకు అధిక పరిమాణంలో విటమిన్ ఎ లభిస్తుంది. దీనితోపాటు బి1, బి2, బి3, సి-విటమిన్లు, కాల్షియం, ఇనుము, భాస్వరం వంటి ఖనిజ లవణాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి.. బొప్పాయిలో ఫోలేట్ కూడా ఉంటుంది.. ఇది చాలా ఆరోగ్యకరమైనది. ఇందులో పొటాషియం.. మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి సమస్యలను దూరం చేసి కంటిశుక్లం సమస్యను కూడా తొలగిస్తుంది. బొప్పాయిలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బొప్పాయిలో కైమోపాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. దీనిలోని ప్రోటీన్లు పేగు ఆరోగ్యానికి సహాయపడతాయి.. కాబట్టి ఇది ఆరోగ్యానికి మంచిది. బొప్పాయి తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనివల్ల సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి. దీనిలోని విటమిన్లు సీజనల్ వ్యాధుల నుండి రక్షిస్తాయి.. ముఖ్యంగా జలుబు లేదా దగ్గు రాకుండా ఉండటం నుంచి కాపాడతాయి.. బొప్పాయిలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇందులో బీటా కెరోటిన్.. లైకోపీన్ ఉంటాయి. ఇది వాపు .. ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది. బొప్పాయి గుండె సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. చర్మ ఆరోగ్యానికి బొప్పాయి చాలా మంచిది. దీనిలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. బొప్పాయి ఆరోగ్యకరమైన చర్మానికి కూడా మేలు చేస్తుంది.. ఇంకా మీరు బొప్పాయిని ఫేస్ మాస్క్‌గా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి తినడం ద్వారా మీరు సులభంగా బరువు తగ్గవచ్చు. ఎందుకంటే ఇందులో ఫైబర్ ఉంటుంది. కాబట్టి కడుపు నిండిన భావన ఎక్కువగా ఉంటుంది.. దీంతో అతిగా తినరు. ఇందులో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. దీని వల్ల మీరు సులభంగా బరువు తగ్గవచ్చు.

# ముఖంలో ఈ మార్పులు కనిపిస్తున్నాయా?



ప్రస్తుత రోజుల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి గురించి చాలా ఎక్కువగా వింటున్నాం. ఇది మొదట్లో పెద్దగా లక్షణాలు చూపించకపోయినా.. రానురాను అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా షుగర్, అధిక బరువు వంటి తీవ్రమైన సమస్యలకు ఇది కారణం కావచ్చు. అయితే కాలేయంలో కొవ్వు పేరుకుపోయే ఈ సమస్యను ప్రారంభ దశల్లో గుర్తించడం కాస్త కష్టమే. అయినప్పటికీ మన ముఖంపై కనిపించే కొన్ని ప్రత్యేక లక్షణాలను గమనించడం ద్వారా ఈ సమస్యను ముందుగానే గుర్తించే అవకాశం ఉంది. మీరు గమనించాల్సిన ముఖ్యమైన లక్షణాల్లో మొదటిది కళ్ల చుట్టూ ఏర్పడే నల్లటి వలయాలు. వీటిని తరచుగా అలసట లేదా నిద్రలేమికి సూచనలుగా భావిస్తుంటారు. కానీ కొన్ని సందర్భాల్లో ఇది కాలేయానికి సంబంధించిన సమస్యకు కూడా ఒక సంకేతం కావచ్చు. కాలేయంపై ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు శరీరం ఆ ఒత్తిడిని ఇలా ముఖం ద్వారా చూపించవచ్చు. మీ చర్మం ముఖ్యంగా కళ్ళలోని తెల్లటి భాగం పసుపు రంగులోకి మారడం గమనిస్తే అది కామెర్లు లేదా లివర్ సంబంధిత సమస్యల ప్రారంభ సూచన కావచ్చు. ఇది శరీరంలో బిలిరుబిన్ అనే పదార్థం స్థాయి అధికంగా ఉందనే సంకేతం. ఇది కాలేయం సరిగ్గా పని చేయడం లేదని తెలియజేస్తుంది. కాలేయం సమర్థంగా పనిచేయకపోతే శరీరంలోని విష పదార్థాలు పూర్తిగా బయటకు వెళ్లవు. ఫలితంగా అవి రక్తంలో కలిసిపోయి ముఖం చుట్టూ వాపుగా కనిపించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా కళ్ళ కింద, బుగ్గల ప్రాంతంలో ఈ వాపు స్పష్టంగా కనిపించవచ్చు. రక్తంలో విష వ్యర్థాలు ఎక్కువగా ఉండటం వల్ల ముఖ చర్మం తన సహజమైన మెరుపును కోల్పోతుంది. ముఖం తెల్లగా జీవం లేనట్లుగా మారిపోవచ్చు. ఇది కాలేయం బాగా పని చేయట్లేదనే మరో సంకేతం. లివర్ పని తీరు మందగించినప్పుడు శరీరంలో విష పదార్థాలు పేరుకుపోతాయి. ఇవి ముఖంపై ప్రభావం చూపుతాయి. కాలేయానికి ఎక్కువ పని భారం పడటం వల్ల శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. ఇది ముఖ చర్మంపై పిగ్మెంటేషన్, మొటిమలు, వాపులు వంటి సమస్యల రూపంలో కనిపించవచ్చు. ముఖ్యంగా హార్మోన్ల నియంత్రణ సరిగా లేకపోవడం వల్ల శరీరంలో ఇతర ఆరోగ్య సమస్యలు కూడా మొదలవ్వవచ్చు.

# ఆరోగ్యంగా ఉన్నారని చెప్పే సంకేతాలు..



మీ శరీరం ఆరోగ్యంగా ఉందని చెప్పే సంకేతాల గురించి మీకు తెలుసా..? మన శరీరం మనకు కొన్ని సూచనలు ఇస్తుంది. వాటిని అర్థం చేసుకుంటే మనం ఎంత ఆరోగ్యంగా ఉన్నామో తెలుస్తుంది. మంచి ఆరోగ్యం కోసం మనం దేనిపై శ్రద్ధ పెట్టాలో ఈ సంకేతాలు చెబుతాయి. మీ కళ్ళు మృదువుగా ఎలాంటి మచ్చలు లేకుండా స్పష్టంగా మెరుస్తున్నాయంటే మీ శరీరంలో ఆరోగ్య సమస్యలు తక్కువని అర్థం. శరీరంలో రక్త ప్రసరణ బాగా జరిగితే అన్ని అవయవాలకు సరిపడా ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. అందుకే కళ్ళు ప్రకాశవంతంగా కనిపిస్తాయి. కళ్ళు ఆరోగ్యంగా ఉంటే మీ మొత్తం ఆరోగ్యం బాగున్నట్లే లెక్క. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, అలారం లేకుండా స్వతహాగా మేల్కొనడం అనేది మంచి అలవాటు. దీని వల్ల మీ స్లీప్ సైకిల్ సక్రమంగా ఉందని తెలుస్తుంది. మంచి నిద్ర ఆరోగ్యానికి చాలా అవసరం. నిద్రలో ఇబ్బందులు లేదా అలారం మీద ఆధారపడటం వంటివి ఉంటే అవి ఆరోగ్య సమస్యలకు సూచనలు కావచ్చు. మీ చర్మం సున్నితంగా ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోతే అది మంచి ఆరోగ్యానికి సంకేతం. శరీరంలో ఎక్కడైనా వాపు లేదా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు చర్మంపై పసుపు పగుళ్లు, నల్ల మచ్చలు లేదా ఇతర గుర్తులు ఏర్పడవచ్చు. కాబట్టి చర్మం ఆరోగ్యంగా ఉంటే మీరు శారీరకంగా బాగున్నారని అనుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయాన్నే మల విసర్జన సాఫీగా జరిగితే అది మీ జీర్ణవ్యవస్థ బాగా పని చేస్తుందని సంకేతం. జీర్ణ సమస్యలు లేకపోతే మీ శరీరం మీరు తిన్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేసుకుంటుందని అర్థం. పేగుల్లో సమస్యలు ఉంటే మల విసర్జన కష్టంగా ఉండవచ్చు, కాబట్టి ఇది సాఫీగా ఉండటం ముఖ్యం. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి తన భావోద్వేగాలపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటాడు. మూడ్ స్వింగ్స్ తక్కువగా ఉంటాయి. ఒత్తిడి, కోపం, చిరాకు, నిస్సహాయత వంటి ప్రతికూల భావోద్వేగాలు తగ్గినట్లయితే మీరు మానసికంగా కూడా బాగున్నారని అర్థం. మానసిక స్థితి స్థిరంగా ఉంటే శారీరక ఆరోగ్యంపై కూడా మంచి ప్రభావం పడుతుంది. ఏదైనా శారీరక ఇబ్బంది లేదా గాయం వచ్చినప్పుడు మీరు త్వరగా కోలుకుంటే అది మీ శరీరం శక్తివంతంగా ఆరోగ్యంగా ఉందని సంకేతం. గాయాలు త్వరగా తగ్గిపోవడం.. శరీరం తగిన రీతిలో స్పందించడం ఆరోగ్యానికి చిహ్నం. దీని వల్ల మీ రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉందని అర్థం. మీ శరీరం ఉల్లాసంగా, చురుకుగా ఉంటే ఎలాంటి పనులైనా సులభంగా చేయగలుగుతారు. శారీరకంగా చురుకుగా కదిలే శక్తి ఉంటే మీరు ఆరోగ్యంగా ఉన్నారని చెప్పవచ్చు. శక్తివంతమైన శరీరం మంచి మానసిక స్థితి మీరు బాగున్నట్లు తెలియజేస్తాయి. మంచి నిద్ర అనేది ఆరోగ్యానికి అత్యంత అవసరం. రోజూ అవసరమైనంత సేపు నిద్రపోవడం ద్వారా శరీరం విశ్రాంతి పొందుతుంది. అర్ధరాత్రి వరకు నిద్రపోకపోవడం, నిద్ర పట్టకపోవడం వంటివి మానసిక లేదా శారీరక సమస్యలకు సూచనలు కావచ్చు. అందువల్ల నాణ్యమైన నిద్ర గుండె, మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది. మీ గుండె ఆరోగ్యాన్ని కూడా ఎప్పటికప్పుడు గమనించాలి. రక్తపోటు, షుగర్ స్థాయిలను సరిగా నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. రోజు వ్యాయామం చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం బలోపేతం అవుతుంది. వీటిని గమనించి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం. ఈ సూచనలను పాటించడం ద్వారా మీరు మీ ఆరోగ్య స్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆరోగ్య సమస్యలను తొందరగా గుర్తించి సరైన సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మీరు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించగలుగుతారు.

# కొబ్బరి నీళ్లతో జుట్టు సమస్యలకు చెక్?

చాలా మంది జుట్టు పొడిబారడం నుంచి ఉపశమనం పొందడానికి క్రమం తప్పకుండా కొబ్బరి నూనెను చర్మానికి రాసుకుంటారు. అయితే కొబ్బరి నూనెలోనే కాదు, దీని నీటిలో కూడా జుట్టుకు మేలు చేసే పదార్థాలు ఉన్నాయని బ్యూటీ నిపుణులు అంటున్నారు. చాలా మంది జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొబ్బరి నూనె ఉపయోగిస్తుంటారు. జుట్టు పొడిబారడం నుంచి ఉపశమనం పొందడానికి క్రమం తప్పకుండా కొబ్బరి నూనెను చర్మానికి రాసుకుంటారు. అయితే కొబ్బరి నూనెలోనే కాదు, దీని నీటిలో కూడా జుట్టుకు మేలు చేసే పదార్థాలు ఉన్నాయని బ్యూటీ నిపుణులు అంటున్నారు. ఇది జుట్టు, చర్మంపై మ్యాజిక్ లాగా పనిచేస్తుందట. మీ ముఖం మీద వృద్ధాప్య ఛాయలు లేదా మొటిమల మచ్చలు ఉంటే కొబ్బరి నీళ్లలో దూదిని ముంచి ముఖాన్ని తుడవాలి. ఇలా ఒక నెల పాటు చేస్తే, మచ్చలు పూర్తిగా మాయమవుతాయని నిపుణులు అంటున్నారు. జిడ్డు లేదా పొడి చర్మం సమస్యకు కూడా కొబ్బరి నీళ్లు భలేగా పనిచేస్తాయి. ఏ రకమైన చర్మానికైనా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. మొటిమలు వచ్చే అవకాశం ఉన్నవారు కొబ్బరి నీళ్లలో దూదిని నానబెట్టి, అప్పుడప్పుడు దానితో ముఖం తుడుచుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. వర్షాకాలంలో చాలా మంది జుట్టు రాలడంతో బాధపడుతుంటారు. కొబ్బరి నీళ్లను కొద్దిగా వేడి చేసి, తలపై మసాజ్ చేసుకోవాలి. ఇలా చేస్తే చాలా త్వరగానే సమస్య నుంచి బయటపడతారని నిపుణులు అంటున్నారు. లేదా షాంపూ చేసిన తర్వాత కొబ్బరి నీళ్లతో జుట్టును కడిగినా ప్రయోజనం ఉంటుంది. ఇది జుట్టును మెరిసేలా చేయడమే కాకుండా, చుండ్రు సమస్యను కూడా తొలగిస్తుంది. కొబ్బరి నీళ్ళను శనగపిండితో కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవాలి. అందులో కొంచెం కూడా కలపవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ఎండలో కాలిపోయిన చర్మాన్ని తిరిగి కాంతివంతం చేయడానికి అద్భుతంగా పనిచేస్తుంది.



బిజినెస్

# జూన్‌లో బ్యాంకులు పది రోజులు బంద్!

## టాటా హారియర్, మహీంద్రా ఎక్స్ఈవీ 7ఈ.. త్వరలో రాబోయే ఎస్‌యూవీలు ఇవే!




**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో ఎస్‌యూవీలకు ఆదరణ పెరుగుతోంది. దీంతో ప్రధాన వాహన తయారీ సంస్థలు వివిధ రకాల సౌకర్యాలతో కూడిన ఎస్‌యూవీలను తీసుకొచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ ఏడాది అలా కొన్ని కొత్త మోడళ్లు, సరికొత్త అప్‌గ్రేడ్‌లతో కూడిన ఎస్‌యూవీలు మార్కెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఆ వివరాలు ఇవీ..

**టాటా హారియర్ ఈవీ**

టాటా మోటార్స్‌కు చెందిన హారియర్ ఈవీ ఈ నెలలోనే రాబోతోంది. మెరుగైన ఇంటీరియర్ స్పేస్, అద్భుతమైన ఫీచర్లతో దీన్ని తీసుకురానున్నారు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ రేంజ్ ఇస్తుందని అంచనా. డ్యూయల్-మోటార్ ఆల్-వీల్ డ్రైవ్, మల్టీ-లింక్ రియర్ సస్పెన్షన్ సిస్టమ్‌తో వచ్చే అవకాశం ఉంది. స్పెసిఫికేషన్లు రివీల్ చేయనప్పటికీ జూన్ 3న మార్కెట్లో విడుదల చేయనున్నారు.

**మారుతీ సుజుకీ ఇ-విటారా**

మారుతీ సుజుకీ తొలి ఎలక్ట్రిక్ వాహనం ఇ- విటారా కూడా ఈ నెలలో రానుంది. హ్యుందాయ్ క్రెటా ఈవీ, ఎంజీ జెడ్ఎస్ ఈవీ, మహీంద్రా బీఈ 6 వంటి కార్లతో పోటీ పడనుంది. 49 %నెఔష్ట్ర, 61 నెఔష్ట్ర% రెండు బ్యాటరీ ఎంపికలతో రానుంది. 500 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది.

**హ్యుందాయ్ వెన్యూ ఫేస్‌లిఫ్ట్**

కాంపాక్ట్ ఎస్‌యూవీ అప్‌డేటెడ్ వెర్షన్‌యే హ్యుందాయ్ వెన్యూ ఫేస్‌లిఫ్ట్. సరికొత్త డిజైన్‌తో తీసుకొస్తున్నారు. ఫీచర్ల వివరాలు ప్రకటించలేదు. టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ, స్కోడా కైలాక్, మారుతీ సుజుకీ బ్రెజ్జా, కియా సోనెట్ వంటి మోడళ్లతో పోటీ పడనుంది.

**మెర్సిడెస్ -ఏఎంజీ జీ63 కలెక్టర్ ఎడిషన్**

ఏఎంజీ జీ63 ప్రత్యేక వెర్షన్ 'కలెక్టర్స్ ఎడిషన్'ను మెర్సిడెస్ బెంజ్ జూన్ 12న పరిచయం చేయనుంది. ఈ ఎస్‌యూవీ వేరియంట్ ప్రత్యేకంగా భారత మార్కెట్ కోసం రూపొందించారు. వైబ్రెంట్ కలర్, సిల్వర్ వీల్స్‌తో తీసుకొస్తున్నట్లు తాజాగా రివీల్ చేసిన టీజర్ చూస్తే తెలుస్తోంది. 4.0 లీటర్ టర్బో వీ8 ఇంజిన్ 577 , 850 టార్క్ ఉత్పత్తి చేస్తుంది.

**మహీంద్రా ఎక్స్ఈవీ 7ఈ**

700 తరహా డిజైన్‌తో మహీంద్రా ఎక్స్ఈవీ 7ఈ రానుంది. దీని గురించి పూర్తి వివరాల్ని కంపెనీ ఇంకా వెల్లడించలేదు. అయితే 59 , 79 బ్యాటరీ ఆప్షన్లతో తీసుకురానున్నట్లు తెలుస్తోంది. సింగిల్ ఛార్జ్‌తో 500 కిలోమీటర్లు రేంజ్ ఇస్తుంది. ఈ ఏడాది ముగిసేలోపే మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది.

జూన్ మాసంలో పది రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ మేరకు సెలవుల జాబితాను ఆర్‌బీఐ విడుదల చేసింది. ప్రతి నెలా బ్యాంకులకు సెలవులు ఉండే విషయం తెలిసిందే. ఏవైనా ఆర్థిక సంబంధిత పనుల కోసం వెళ్లేవారు ఏయే రోజుల్లో బ్యాంకులు పని చేస్తాయో.. సెలవులుంటాయో తెలుసుకోవడం మంచిది. సాధారణ సెలవులు, ప్రత్యేక రోజులు, పండుగలు కలుపుకొని 12 రోజుల సెలవులు రానున్నాయి. బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంక్, యూపీఐ సర్వీసులు నిరంతరాయంగా పని చేయనున్నాయి. డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసేందుకు వీలుంటుంది. నగదు ఉపసంహరణ కోసం ఏటీఎంలు అందుబాటులో ఉండనున్నాయి. పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ కోసం మెషిన్స్ సైతం అందుబాటులోకి తీసుకువచ్చాయి. వీటితో అకౌంట్‌లో డబ్బులు చేసుకునే వీలున్నది. పలుసేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. అలాంటి సమాచారం సెలవుల గురించి సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులు చేసుకునే వీలు కలుగుతుంది.

బ్యాంకుల సెలవుల జాబితా..

జూన్ 1 : ఆదివారం సందర్భంగా హాలీడే.

జూన్ 6 : బక్రీద్ నేథ్యంలో కేరళలో బ్యాంకులకు హాలీడే.

జూన్ 7 : బక్రీద్ సందర్భంగా దేశవ్యాప్తంగా సెలవు. గుజరాత్, సిక్కి, కేరళ, అరుణాచల్‌ప్రదేశ్‌లో బ్యాంకులు ఓపెన్.

జూన్ 8 : ఆదివారం సందర్భంగా సెలవు.




జూన్ 11 : సంత్ కబీర్ జయంతి. సిక్కిం, మేఘాలయలో బ్యాంకులు బంద్.

జూన్ 14 : రెండోశనివారం సందర్భంగా హాలీడే.

జూన్ 15 : ఆదివారం సందర్భంగా సెలవు.

జూన్ 22 : ఆదివారం సందర్భంగా హాలీడే.

జూన్ 27 : జగన్నాథ రథయాత్ర సందర్భంగా ఒడిశా, మణిపూర్‌లో సెలవులు.

జూన్ 28 : నాల్గో శనివారం సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్.

జూన్ 29 : ఆదివారం సందర్భంగా హాలీడే.

జూన్ 30 : శాంతి దినోత్సవం సందర్భంగా మిజోరాంలో హాలీడే.

## ప్రైవేట్ బ్యాంకుల క్రెడిట్‌కార్డులపై కొత్త చార్జీలు.. జూలై 1 నుంచి..

ప్రైవేట్ బ్యాంకులు క్రెడిట్ కార్డు లావాదేవీలపై ఛార్జీలను పెంచుతున్నాయి. బ్యాంకింగ్ దిగ్గజాలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ రెండూ క్రెడిట్ కార్డు లావాదేవీల నిబంధనలను సవరించాయి. కొత్త చార్జీలను ప్రవేశపెడుతున్నాయి. ఇవి జూలై 1 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ మేరకు కస్టమర్లకు ఆయా బ్యాంకులు నోటిఫికేషన్లు పంపించాయి.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్పులివే..**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు లావాదేవీల నిబంధనలను సవరించింది. గేమింగ్, వాలెట్ లోడింగ్, యుటిలిటీ ఛార్జీలపై జూలై 1 నుండి కొత్త ఛార్జీలను ప్రవేశపెట్టింది. డ్రీమ్ 11, రమ్మీ కల్చర్, జంగ్లీ గేమ్స్ లేదా ఎంపీఎల్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో నెలకు రూ .10,000 కంటే ఎక్కువ లావాదేవీలు చేస్తే 1% ఛార్జీ వర్తిస్తుంది. ఇది గరిష్టంగా రూ.4,999గా ఉంటుందని, ఆన్ లైన్ గేమింగ్ లావాదేవీలపై ఎలాంటి రివార్డు పాయింట్లు లభించవని బ్యాంక్ తెలిపింది. క్రెడిట్ కార్డును ఉపయోగించి పేటీఎం, మొబిక్విక్, ఫ్రీచార్జ్ లేదా ఓలా మనీ వంటి ప్లాట్‌ఫామ్‌లలో నెలకు రూ .10,000 కంటే ఎక్కువ వాలెట్ లోడింగ్ చేస్తే 1% చార్జీ వసూలు చేస్తారు. నెలకు మొత్తం వాలెట్ లోడింగ్ ఖర్చుకు ఈ ఛార్జీ వర్తిస్తుంది. గరిష్టంగా రూ .4,999 ఉంటుంది. క్రెడిట్ కార్డులతో నెలకు రూ.50,000 లకు మించిన యుటిలిటీ లావాదేవీలపై 1% ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. నెలకు మొత్తం యుటిలిటీ ఖర్చులకు ఈ ఛార్జీ వర్తిస్తుంది. ఇది రూ .4,999 వరకు ఉంటుంది. అయితే బీమా లావాదేవీలను




యుటిలిటీ లావాదేవీలుగా పరిగణించబోమని, అందువల్ల వీటిపై ఎలాంటి ఛార్జీలు వర్తించవని బ్యాంక్ స్పష్టం చేసింది. రెంట్, ఫ్యూయల్, ఎడ్యుకేషన్ కేటగిరీలకు సంబంధించి ఒక్కో లావాదేవీకి గరిష్ట ఛార్జీని రూ.4,999గా నిర్ణయించారు. ప్రస్తుతం రూ .15,000 మించిన ఇంధన లావాదేవీలపై మాత్రమే 1% ఛార్జీ వసూలు చేస్తున్నారు. జూలై 1 నుంచి అన్ని అద్దె లావాదేవీలకు ఇది వర్తిస్తుంది. అయితే కాలేజీ/స్కూల్ వెబ్‌సైట్లు లేదా వాటి పీఓఎస్ మెషీన్లలో థర్డ్ పార్టీ యాప్ చెల్లింపుల ద్వారా చేసే విద్యా లావాదేవీలకు మాత్రం ఎటువంటి ఛార్జీలు వసూలు చేయరు.

**ఐసీఐసీఐ బ్యాంక్ కొత్త చార్జీలు**

డీడీ (డిమాండ్ డ్రాఫ్ట్), పీవో (పే ఆర్డర్), ఏటీఎం ఇంటర్‌చేంజ్, ట్రాన్సాక్షన్స్, క్యాష్ ట్రాన్సాక్షన్స్, డెబిట్ కార్డు ఫీజులను ఐసీఐసీఐ బ్యాంక్ సవరించింది. నగదు డిపాజిట్, చెక్కు, డీడీ, పీవో బదిలీకి ఛార్జీలను ప్రతి రూ.1000కు రూ.2గా సవరించింది. ఇది కనిష్ఠంగా రూ.50, గరిష్టంగా రూ.15 వేలు ఉంటుంది. గతంలో రూ.10,000 వరకు అయితే రూ.50, రూ.10,000 దాటితే ప్రతి రూ.1000కు రూ.5 చొప్పున జనరల్ చార్జీలు వసూలు చేసేవారు.

ఏటీఎం ఇంటర్ఛేంజ్ లావాదేవీలకు 3 మూడు దాటితే ఒక్కో ఆర్థిక లావాదేవీకి రూ.23, ఆర్థికేతర లావాదేవీకైతే రూ.8.5 లుగా బ్యాంకు సవరించింది. ఇవి గతంలో వరుసగా రూ.21, రూ.8.5లుగా ఉండవి. ఇక ఐసీఐసీఐ బ్యాంకు ఏటీఎంలలో లావాదేవీలు 5 దాటితే ఒక్కో ట్రాన్సాక్షన్‌కు ఛార్జీని రూ.21 నుంచి రూ.23కు పెంచారు. డెబిట్ కార్డు వార్షిక ఫీజును రూ.200 నుంచి రూ.300కు, రీప్లేస్ మెంట్ కార్డు ఫీజును రూ.200 నుంచి రూ.300కు పెంచారు.

# 2025 ఎ ఇక బౌలర్లకు పండగే.. త్వరలోనే కొత్త రూల్‌ని తీసుకురానున్న ఐసీసీ!

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ త్వరలోనే కొత్త రూల్స్‌ను తీసుకురాబోతున్నది. ఇది బౌలర్లకు పండగలాంటి వార్తే. వన్డే క్రికెట్‌లో గత కొద్ది సంవత్సరాలుగా రెండు బాల్స్ నిబంధన అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ రూల్ బౌలర్లకు పెద్దగా అనుకూలంగా లేదని.. బ్యాటర్లకు ఉపకరిస్తుందనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో కొత్త నిబంధనతో బౌలర్లకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఒక వన్డే ఇన్నింగ్‌లో రెండు వేర్వేరు బాల్స్‌ను ఒక్కో ఎండ్ నుంచి 25 ఓవర్ల చొప్పున బౌలింగ్ వేస్తున్న విషయం తెలిసిందే. అయితే, క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి కొత్తగా ఈ కొత్త నిబంధన అమలులోకి రానున్నది. ఈ రూల్స్ ప్రకారం.. మ్యాచ్ ప్రారంభం నుంచి 34 ఓవర్‌కు రెండు బాల్స్‌ను ఉపయోగిస్తారు. అప్పటి నుంచి ఒక్కో ఎండ్ నుంచి రెండో బాల్స్‌ని ఉపయోగిస్తారు.




అయితే, 35వ ఓవర్ తర్వాత ఫీల్డింగ్ సైడ్ రెండు బాల్స్‌లో ఒకదాన్ని మాత్రమే ఎంచుకొని.. మిగతా ఓవర్ల వరకు అదే బాల్‌ను వినియోగించాల్సి ఉంటుంది. గతంలో రెండు బాల్స్ వాడటం వల్ల ఒక బంతి చాలా ఎక్కువగా పాతపడకపోవడం వల్ల రివర్స్ స్వింగ్ చాలా అరుదుగా లభిస్తుండేది. కానీ, 35వ ఓవర్‌లో ఒకే బాల్‌ను కొనసాగించడం వల్ల బంతి పాతపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాంతో చివరి 10 ఓవర్లలో రివర్స్ సింగ్ లభించే అవకాశాలు మరింత పెరుగుతాయి. దాంతో బౌలర్లకు మరింత ప్రయోజనకరంగా ఉండనున్నది. వన్డేల్లో బ్యాట్స్‌మెన్ హవా ఎక్కువగా ఉందని.. బౌలర్లకు ఎలాంటి ప్రయోజనం లేదనే విమర్శలు వచ్చాయి. బాల్‌కు, బ్యాట్‌కు మధ్య పోటీ సమతూకంగా ఉండాలని చూడాలని పలువురు మాజీలు డిమాండ్ చేశారు. తాజాగా ఐసీసీ నవ్వే ఫార్మాట్‌లో సమతూకం తీసుకువచ్చినట్లవుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఈ సారి ఆర్‌సీబీకి అనుకూలించేనా..?



ఐపీఎల్ చివరి దశకు చేరింది. ఆదివారం క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో తలపడనున్నది. ఈ మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు జూన్ 3న అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనున్నది. ఆర్‌సీబీ తొలిసారి టైటిల్ గెలిచేందుకు అవకాశాలున్నాయి. అన్ని సమీకరణాలు సైతం ఆర్‌సీబీకి అనుకూలంగానే ఉన్నాయి. అయితే, ఐపీఎల్ ఫైనల్‌కు ముంబయి చేరితో మాత్రం ఆర్‌సీబీకి కష్టతరంగా మారే అవకాశం ఉన్నది. అయితే, అంతకు ముందు ముంబయి జట్టు.. పంజాబ్‌ను అధిగమించాల్సి ఉంది. క్వాలిఫయర్-1 గెలిచిన జట్టుకే టైటిల్‌ను ఎక్కువసార్లు గెలిచింది. క్వాలిఫయర్-2లో గెలిచిన జట్టు మాత్రమే తక్కువ సార్లు ఈ ఘనత సాధించాయి. పీఎల్ ప్రారంభం అంటే 2008 నుంచి 2010 వరకు లీగ్ నాకౌట్ మ్యాచ్‌లు సెమీ ఫైనల్ ఫార్మాట్‌లో జరిగాయి. అయితే, 2011 నుంచి నియమాలు మారాయి. సెమీ ఫైనల్ ప్లేఆఫ్‌లు ప్రారంభమయ్యాయి. క్వాలిఫయర్-1, క్వాలిఫయర్-2, ఎలిమినేటర్ మ్యాచ్‌లు తీసుకువచ్చింది. అప్పటి నుంచి 2024 వరకు మొత్తం 14 సీజన్లు ఈ ఫార్మాట్‌లో జరిగాయి. ఇందులో క్వాలిఫయర్-1 గెలిచిన జట్టు 11 సార్లు ఫైనల్ గెలిచింది. క్వాలిఫయర్-2 గెలిచిన జట్టు టైటిల్‌ను ఎక్కువ సార్లు గెలువలేకపోయింది. ఆర్‌సీబీ జట్టు సైతం ఈ జాబితాలో ఉంది. ఇక ఐపీఎల్‌లో ఆర్‌సీబీ ఫైనల్‌కు చేరడం ఇది నాలుగోసారి. ఇంతకు ముందు 2009, 2011, 2016లో ఫైనల్‌కు చేరింది. 2016లో ఆర్‌సీబీ క్వాలిఫయర్-1 గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. కానీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆర్‌సీబీని ఫైనల్‌లో ఓడించింది. ఆ సమయంలో ఎస్ఆర్‌హెచ్ ఎలిమినేటర్ ఆడి ఫైనల్‌కు చేరింది. ఎలిమినేటర్ ఆడి ఫైనల్‌కు చేరుకొని టైటిల్‌ను గెలిచిన ఏకైక జట్టుగా ఎస్ఆర్‌హెచ్ ఈ ఘనత సాధించింది.

**11 సార్లు టైటిల్‌ను నెగ్గిన క్వాలిఫయర్-1..**

క్వాలిఫయర్-1 గెలిచిన జట్టు 14 సార్లు ఫైనల్ చేరగా.. 11 సార్లు టైటిల్‌ను గెలిచింది. దాంతో ఈ సారి ఆర్‌సీబీ టైటిల్ ఆశ నెరవేరుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, 2013, 2016, 2017లో మాత్రం క్వాలిఫయర్-1 గెలిచిన జట్టు మాత్రం ఫైనల్‌లో ఓటమి పాలయ్యాయి. మరోవైపు, క్వాలిఫయర్-2 గెలిచిన జట్టు మూడుసార్లు టైటిల్‌ను గెలిచాయి.

స్పోర్ట్స్

## మరో రెండు రోజుల్లో నా కల.. నా వాగ్దానం నిజం కాబోతున్నాయి!



ఒలింపిక్ విజేత లొవ్లీనా బొర్గొహెయిన్ తన కలను సాకారం చేసుకోబోతోంది. అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుతున్న లొవ్లీనా త్వరలోనే బాక్సింగ్ అకాడమీని ప్రారంభించనుంది. తమ ప్రాంతంలోని యువ బాక్సర్లకు ప్రపంచ స్థాయి వసతులతో కూడిన మెరుగైన శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో ఆమె గువాహటిలో కొత్త కోచింగ్ సంస్థను మొదలు పెట్టనుంది. ఈ అకాడమీని మంగళవారం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ప్రారంభించున్నారు. 'ఈ అకాడమీ ఒక శిక్షణ కేంద్రం మాత్రమే కాదు. దీంతో నా కల సాకారం అవ్వడమే కాదు నేను చేసిన వాగ్దానం కూడా నెరవేరనుంది. బాక్సింగ్ రింగ్‌లో అడుగుపెట్టాలనుకుంటున్న ఎందరో యువతీ యువకులకు శిక్షణ ఇవ్వాలనుకున్న నా కోరిక త్వరలోనే నిజం కాబోతున్నది' అని టోక్యో విశ్వ క్రీడల్లో కాంస్యతో మెరిసిన లొవ్లీనా వెల్లడించింది. 'లొవ్లీనా బాక్సింగ్ అకాడమీ ద్వారా యువ అథ్లెట్లలో నైపుణ్యం పెంచాలనే నా స్వప్నం ఫలించనుంది. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనేది నా లక్ష్యం. మా అకాడమీలో బాక్సింగ్‌తో పాటు వాళ్లకు క్రమశిక్షణ అలవర్చడం, ప్రశాంతంగా ఉండడం, విజయానికి అవసరమైన మెలకువలు అబ్బుతాయి. ఇందులోని ప్రపంచ స్థాయి వసతులు వాళ్లు దీటుగా రాణించడంలో సాయపడుతాయి' అంటోంది ఛాంపియన్. టోక్యో విశ్వ క్రీడల్లో లొవ్లీ 69 కిలోల విభాగంలో కంచు మోత మోగించింది. తద్వారా విజేందర్ సింగ్, మేరీ కోమ్‌ల తర్వాత బాక్సింగ్‌లో దేశానికి కాంస్యం అందించిందీ యువకెరటం. ప్రస్తుతం 75 కిలోల విభాగానికి మారిన తను.. లాస్ ఏంజెల్స్‌లో జరగబోయే ఒలింపిక్స్‌లో పతకంపై కన్నేసింది.

# కిరణ్ అబ్బవరం కొత్త మూవీ అప్‌డేట్!

క మూవీ సూపర్ హిట్ తర్వాత యంగ్ హీరో కిరణ్ అబ్బవరం దిల్ రుబా అంటూ ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ లవ్ స్టోరీ టాలీవుడ్ సినీ ప్రియులకు అంతగా కనెక్ట్ కాలేదు. మార్చిలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు ఫర్వాలేదనిపించినా కలెక్షన్లపరంగా రాబట్టిలేకపోయింది. ఈ మూవీ తర్వాత మరోసారి ప్రేమకథతోనే అభిమానుల ముందుకు రానున్నారు. తాజాగా తన కొత్త మూవీకి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు కిరణ్ అబ్బవరం. అయితే ఈ సారి కాస్త భిన్నంగానే ఉంటుందని అంటున్నాడు కిరణ్. 'ప్రేమ కథలు చాలానే ఉంటాయి%ొ%. కానీ ఇది మాత్రం .. రేపు కలుద్దాం' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచేశాడు. ఈ సినిమాకు సంబంధించి టైటిల్, గ్లింప్స్ సోమవారం విడుదల చేస్తామని ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆయన పోస్టర్‌ను పంచుకున్నారు. పోస్టర్ చూస్తుంటే ఫుల్ లవ్ అండ్ ?రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గానే తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తోంది.




## తనకి బతకాలని లేదనే బాధని రష్మికతో పంచుకున్న అభిమాని..




ఛలో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించి ఆ తర్వాత మంచి విజయాలు అందుకొని బాలీవుడ్‌లోను సత్తా చాటుతుంది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా మారిన ఈ ముద్దుగుమ్మ గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండతో ఎఫైర్ విషయంలో ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. అయితే రష్మిక ఈ స్థాయికి రావడానికి చాలా కష్టాలు పడింది. ఆమె జీవితం పూలపాన్పు ఏమీ కాదు. చిన్నప్పుడుఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ అమ్మడు ఎన్నో అవరోధాలని ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరింది. బాల్యంలో తన తల్లిదండ్రులు అద్దె కట్టలేక ఎన్నోసార్లు ఇళ్లు మారాల్సి వచ్చిందని, పేరెంట్స్ పడుతున్న కష్టాలు చూసి కనీసం ఓ బొమ్మ కొనివ్వమని కూడా అడిగేదాన్ని కాదంటూ అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే చిన్నప్పుడు పడ్డ ఆ ఆర్థిక కష్టాలే తనకు డబ్బు విలువ తెలియజేసేలా చేసిందని పేర్కొంది. కెరీర్ విషయంలో స్థిరంగా ఉండాలని, మనసుకు నచ్చిన పని చేయాలని తాను అందరికీ సలహా ఇస్తానంటూ రష్మిక పేర్కొంది. కూర్గ్ లాంటి ఒక చిన్న పట్టణంలో పుట్టిన తాను, ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే అని తెలియజేసింది. ఈ ప్రయాణంలో ఎదురయ్యేవి కఠినమైన పాఠాలు కావు, అన్నీ విలువైన అనుభవాలే. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండేందుకు ప్రయత్నించండి. కానీ, ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి సారించండి అని స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చింది. ఇక ఒక అభిమాని, "జీవితంలో ప్రతిదీ తప్పుగా జరిగే సమయంలో, కనీసం బతకాలని కూడా అనిపించకపోతే, ఎలా ఎదుర్కోవాలి? నేను విలువలేని మనిషినిగా అనిపిస్తోంది. దయచేసి సూచనలివ్వండి" అంటూ రష్మికను అడిగారు.దానికి స్పందించిన రష్మిక.. , "నీకు నమ్మకంగా ఉన్న వాళ్ళ మధ్య ఉంటే ఈ రోజు కూడా గడిచిపోతుంది అని నమ్మాలి. అదే పనిని రేపూ, ఎల్లుండీ కొనసాగిస్తూ ఉంటే ఆ తరువాత నీకే అర్థం అవుతుంది.. నీవు ఎదుగుతున్నావు అని, కష్టాలని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నావు అని. ఆ తర్వాత నీ శక్తిని చూసి నీకే గర్వంగా అనిపిస్తుంది అంటూ రష్మిక చాలా తెలివిగా అభిమానికి సమాధానం ఇచ్చింది. ఆమెపై ప్రశంసల జల్లు కురుస్తుంది. కాగా, రష్మిక మందన్న గత రెండేళ్లలో నటించిన మూడు బ్లాక్‌బస్టర్ సినిమాలు యానిమాల్, పుష్ప 2, ఛావా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 3వేల 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన విషయం తెలిసిందే.




## హిట్ మూవీ సీక్వెల్.. ఆఫర్ నేనే వదులుకున్నా

ఇంటర్నెట్‌డెస్క్: ఒకానొక సమయంలో దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుని అనంతరం బాలీవుడ్‌లో పలు సినిమాల్లో యాక్ట్ చేశారు నటి ఇలియానా గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించారు. నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు. ఇందులో భాగంగా ఓ నెటిజన్.. ఆమె నటించిన ఓ హిట్ మూవీ సీక్వెల్ గురించి ప్రశ్నించాడు. దానిపై ఆమె స్పందించారు. సీక్వెల్‌లో నటించే అవకాశం తొలుత తనకే వచ్చిందని.. కాకపోతే తానే దానిని వదులుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు.

"మేడమ్.. 'రైడ్ 2' సినిమాలో మీరెందుకు నటించలేదు? మీ కమ్‌బ్యాక్ ఎప్పుడు ఉంటుంది?" అని నెటిజన్ అడగ్గా.. "సినిమాలను నేనెంతో మిస్ అవుతున్నా. నాక్కూడా ఆ సినిమాలో భాగం కావాలనిపించింది. 'రైడ్' నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. మాలిని పాత్రలో మరోసారి ఒదిగిపోవాలనుకున్నా. మా దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా, నటుడు అజయ్ దేవ్‌గణ్‌తో కలిసి వర్క్ చేయాలని నాక్కూడా ఉంది. నిజం చెప్పాలంటే, సీక్వెల్ తెరకెక్కించాలనుకున్నప్పుడు టీమ్ నన్ను సంప్రదించింది. మళ్లీ యాక్ట్ చేయమని అడిగింది. కాకపోతే, అదే సమయంలో నాకు బాబు పుట్టాడు. దానివల్ల నా ప్రాధాన్యతలు మారిపోయాయి. 'రైడ్ 2' ప్రమోషన్స్‌లో వాణి కపూర్ ఎంతో యాక్టివ్‌గా పాల్గొన్నారు. ఈ పాత్రకు ఆమె కూడా ప్రత్యేకతను తీసుకువచ్చే ఉంటుందని నమ్ముతున్నా" అని ఇలియానా చెప్పారు. "భవిష్యత్తులో సినిమాల్లోకి వచ్చే అవకాశం ఉందా?" అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. తప్పకుండా వస్తానని బదులిచ్చారు. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తితో ఇలియానా వివాహం జరిగింది. అదే ఏడాది ఒక బాబుకు ఆమె జన్మనిచ్చారు. "గర్భం ధరించాకా పనిచేయాలనుకున్నా.. కానీ ఈ సమయంలో తలెత్తిన కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా ఇంటికే పరిమితమవ్వాల్సి వచ్చింది. ఈ ప్రతికూల పరిస్థితుల్లో మా అమ్మ, నా భర్త మైఖేల్ నాకు అండగా నిలిచారు. ఈ సమస్యల నుంచి బయటపడే ధైర్యాన్ని నాలో నింపారు" అని గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అజయ్ దేవ్‌గణ్ - ఇలియానా జంటగా నటించిన 'రైడ్' 2018లో విడుదలై విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా నిర్మించిన 'రైడ్ 2' మే ఆరంభంలో విడుదలైంది.



## మ్యాడ్ హీరో గ్యాంబ్లర్స్ ట్రైలర్ మాములుగా లేదుగా.. పక్కా హిట్టేనా?

'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన సంగీత్ శోభన్ ఇప్పుడు తన ప్రధాన పాత్రలో గ్లాంబ్లర్స్ అనే చిత్రంతో ప్రేక్షకులని పలకరించేందుకు సిద్ధమయ్యాడు. ఎప్పుడో విడుదల కావలసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు థియేటర్స్‌లోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ జోరుగా చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు. నాలుగు రోజుల క్రితం టీజర్, ఫస్ట్ సాంగ్ ను రిలీజ్ చేసారు. తాజాగా ట్రైలర్ ను ఆవిష్కరించారు.'ఆడటం చేతగాని వాడికి జూదం అంటే నేరం అనిపిస్తుంది.. ఆడటం తెలిసిన వాడికి జూదం నేరం కాదు ' అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్ లో ఒక క్లబ్ లో జరిగే సన్నివేశాలను చూపించారు. ఇందులో కొందరు వ్యక్తులు క్లబ్ లో గేమ్ ఆడటం, హీరో వాళ్ళతో ఏదో డీల్ సెట్ చేసుకోవడం, దాని వెనుక ఇంకేదో మిస్టరీ ఉందని అనుకునేలా ఈ ట్రైలర్ ఉంది.ఈ చిత్రంలో మిస్టరీతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ దండిగా ఉంటుందని అర్థమవుతుంది. మ్యాడ్, 'మ్యాడ్ స్క్వేర్' సినిమాల్లో కామెడీతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్.. గ్యాంబ్లర్స్ అనే చిత్రంలో చాలా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. కౌబాయ్ తరహా కాస్ట్యూమ్స్ లో కనిపించి ఆకట్టుకున్నారు. ప్రశాంతి చారులింగా, రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్, సాయి శ్వేత, జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, మధుసూదన్ రావు తదితరులు ఈ చిత్రంలో ఇతర పాత్రలు పోషించారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించగా, ఈ చిత్రం చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 6న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## ఒకే సినిమాకు రెండు క్లైమాక్స్‌లు.. 'హౌస్‌ఫుల్ 5' కొత్త ప్రయోగం!




బాలీవుడ్ కామెడీ ఫ్రాంచైజీ సిరీస్‌లో భాగంగా వస్తున్న 'హౌస్‌ఫుల్ 5' ఒక కొత్త ప్రయోగానికి సిద్ధమైంది. సాధారణంగా ఏ సినిమాకు అయిన ఒకే క్లైమాక్స్ ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా మాత్రం రెండు వేర్వేరు క్లైమాక్స్‌లతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. హౌస్‌ఫుల్ 5హౌస్‌ఫుల్ 5 అనే రెండు వెర్షన్లలో సినిమా విడుదల కానుంది. ఈ రెండు వెర్షన్లలో కేవలం క్లైమాక్స్‌లు మాత్రమే కాదు, 'కిల్లర్స్' (సినిమాలోని విలన్ పాత్రలు) కూడా భిన్నంగా ఉంటాయని తెలుస్తోంది. సాజిద్ నదియాద్‌వాలా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితీష్ దేశ్‌ముఖ్, నానా పటేకర్ వంటి స్టార్ నటీనటులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుండి విడుదలైన "ఫుగ్గీ డ్యాన్స్" వంటి పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. జూన్ 6, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'హౌస్‌ఫుల్ 5' ఈ వినూత్న ప్రయోగంతో ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,